జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 1 అక్టోబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

# పెట్టుబడులకు ఏపీ అనుకూలం

దక్షిణ కొరియాలో 'లొట్టే' గ్రూప్ ప్రతినిధులతో మంత్రులు భేటీ

కియా ప్రతినిధులతోనూ భేటీ

రండి విశాఖలో నిర్వహించే సీఐఐ సదస్సులో పాల్గొనండి



**అమరావతి**

దక్షిణ కొరియా రాజధాని సియోల్ లో ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ లొట్టే సంస్థ ప్రతినిధులతో మంత్రులు పి. నారాయణ, బీసీ జనార్దన్ రెడ్డి, ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రపంచవ్యాప్తంగా ఫుడ్, రిటైల్, కెమికల్స్, అతిథ్యం వంటి రంగాలలో పెట్టుబడులు పెట్టే లొట్టే గ్రూప్ ప్రతినిధులను ఆహ్వానించారు. రాష్ట్రంలో పెట్టుబడుల అనుకూల వాతావరణం.. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వంటి సానుకూల అంశాలను లొట్టే గ్రూప్ ప్రతినిధులకు వివరించిన మంత్రులు. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా.. నవంబర్ 14,15 తేదీల్లో విశాఖ వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 30 వ సిఐఐ భాగస్వామ్య సదస్సుకు లొట్టే సంస్థ ప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించిన మంత్రులు. ఆంధ్రప్రదేశ్ లో సుస్థిర ప్రభుత్వంతో.. అభివద్ధి దిశలో తొలి అడుగులు పడుతున్న వేళ.. వ్యూహాత్మక పెట్టుబడులకు రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలపై వివరించిన మంత్రులు. సమావేశంలో పాల్గొన్న అధికారులు ఎం.టీ.కృష్ణ బాబు, ఇండియన్ ఎంబసీ, ఈడీబీ అధికారులు



## త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ

- "మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి.
- ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం
- విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది
- ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది.
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్

# నిధులిచ్చి ఏపీని ఆదుకోండి

- 'పూర్వోదయ పథకం' కింద నిధులు మంజూరు చేయండి
- వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ఆ నిధులే కీలకం
- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రికి సీఎం చంద్రబాబు వినతి
- చంద్రబాబు కుఢిల్లీలో స్వాగతం పలికిన సానా సతీష్ బాబు పయ్యావుల కేశవ్ కేంద్రమంత్రి చంద్రశేఖర్



**ఢిల్లీ**

ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి పూర్వోదయ పథకం కింద నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రాన్ని కోరారు. ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అయిన సీఎం ఆమెకు ఈ అంశంపై వినతిపత్రం సమర్పించారు. దేశంలోని తూర్పు ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం పూర్వోదయ పథకానికి శ్రీకారం చుట్టిన నేపథ్యంలో ఏపీపై దృష్టి పెట్టాలని సీఎం విజ్ఞప్తి చేశారు. పూర్వోదయ పథకంలో భాగంగా బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ఎంపిక చేశారు. పూర్వోదయ నిధులతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలను అభివద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు కేంద్ర ఆర్థిక మంత్రికి ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి రాజ్యసభ - మిగతా3లో

# తమిళనాట పట్టుకోసం బీజేపీ ఎత్తులు




- విజయ సభలో తొక్కిసలాట నేపథ్యంలో సరికొత్త ప్లాన్
- హేమామాలిని సారథ్యంలో కమిటీ.. కరూర్ లో పర్యటన
- పాత మిత్రులతో కలిసి కొత్త పోరుకు సిద్ధం



## మన మిత్ర దేశాలు ప్రతిసారీ సాంకేతికతను పంచుకోవు

- ఎయిర్ మార్షల్ ఏకే భారతి
- ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవు
- మన మిత్ర దేశాలు ఎల్లవేళలా మనతో సాంకేతికతను పంచుకుంటారనే నమ్మకం లేదు
- భవిష్యత్తు యుద్ధాల్లో విజయం సాధించాలంటే దేశీయంగా ఆయుధ తయారీ మరింత పెంచడమే మార్గమం

# సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు తేడాను ప్రజలకు వివరించాలి



- "చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుంది
- ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి
- పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు
- గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది
- కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది
- మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపు

**అమరావతి**

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఏపీ సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. మంగళవారం సీఎం వారితో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. "చేసిన పనులు చెబితేనే ప్రజల్లో ప్రభుత్వం పట్ల నమ్మకం పెరుగుతుంది. ప్రజలతో మమేకమే కాదు.. మంచి పేరు తెచ్చుకోవాలి. పార్టీకి ప్రజాప్రతినిధులు, నేతలే ప్రతినిధులు. వ్యవహారశైలితో పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి. గత ప్రభుత్వం ట్రూఅప్ పేరుతో విద్యుత్ ఛార్జీలను పెంచింది. కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో తగ్గించింది. సోలార్, విండ్ సంప్రదాయేతర ఇంధన వనరుల ఉత్పత్తిపై దృష్టిపెట్టాం. సమర్థ పాలనకు.. అసమర్థ పాలనకు ఉన్న తేడాను ప్రజలకు - మిగతా3లో




# నా బీసీ' మాటలు అర్థరహితం

- జగన్‌పై మంత్రి పార్థసారథి సెటైర్లు
- వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదు
- నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుంది
- వైసీపీలో బీసీలకు న్యాయం జరిగే పరిస్థితి లేనేలేదు
- గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కేవలం నామమాత్రంగా కుర్చీలకు పరిమితం చేశారు

**అమరావతి**

నేతి బీరకాయలో నేతి ఎలా అయితే ఉండదో.. నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ అంటూ చెప్పుకునే జగన్ రెడ్డికి ప్రేమ కూడా అదే విధంగా ఉంటుందని మంత్రి కొలుసు పార్థసారథి వ్యాఖ్యలు చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. వైసీపీ సామాజిక న్యాయమని చెప్పడమే కానీ, ఆచరణ ఉండదని విమర్శించారు. బీసీ నాయకుడు చంద్రయ్యను - మిగతా3లో




## 2026 ఫిబ్రవరికి ముందే హెచ్-1బీ వీసాల్లో మార్పులు

- తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హెవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు
- 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయి
- హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదు

# తమిళనాట పట్టుకోసం బీజేపీ ఎత్తులు



దేశంలో ఇంతపెద్ద రాష్ట్రాన్ని అయినా జయిస్తున్న భారతీయజనతా పార్టీకి దక్షిణాది మాత్రం కొరుకుడుపడడం లేదు.. ఇటువైపున్న ద్రావిడ రాష్ట్రాలు తమిళనాడు.. కర్ణాటక.. కేరళ.. ఏపీ.. తెలంగాణ.. పాండిచ్చేరి.. ఈ రాష్ట్రాల్లో బీజేపీ ఉనికి అంతంతమాత్రమే.. ఏదో నానా యాతనా పడి..ఏదోలా కర్ణాటకలో ఏదోలా అధికారం దక్కించుకున్నా అది మూన్నాళ్ళ ముచ్చటే అవుతోంది తప్ప మళ్ళా అక్కడ అధికారాన్ని నిలుపుకోవడం బీజేపీకి సాధ్యం కావడం లేదు. ఇక ప్రాంతీయపార్టీలు ఆలవాలమైన తమినాడులో అయితే దశాబ్దాలుగా పోరుతున్నా బీజేపీ అడుగుకూడా పెట్టేందుకు వీలు చిక్కడంలేదు. అక్కడ ఉంటే అన్నాడీఎంకే.. కూడా డీఎంకే.. ఇక మిగతావన్నీ చిన్నా చితకాపార్టీలు మాత్రమే.. దేశాన్ని 75 ఏళ్ళు పాలించిన కాంగ్రెస్ కూడా తమిళనాట నాడు కరుణానిధి.. నేడు స్టాలిన్ చాటున మనుగడసాగించడమే తప్ప సొంతంగా అక్కడ సాధించిందేమీ లేదు.. ఇక బీజేపీ మాత్రం ఇప్పుడు ఎలాగైనా అక్కడ పాగా వేయాలని తీవ్రంగా తాపత్రయపడుతోంది. ఆ రాష్ట్ర శాసన సభలో 234 సీట్లుండగా అక్కడ 2026 ఏప్రిల్.. మే నెలల్లో ఎన్నికలు జరగనున్నాయి.. ప్రస్తుతానికి 46 శాతం ఓట్లు సాధించిన స్టాలిన్ సారధ్యంలోని డీఎంకే 159 సీట్లు సాధించి అధికారంలో ఉంది.. తరువాత 74 సీట్లతో పాళనిస్వామి సారథ్యంలోనే అన్నా డీఎంకే ప్రతిపక్ష పాత్రలో ఉంది.. ఇక ఇక్కడ బీజేపీకి స్థానం తక్కువే.. కానీ ఆశ చావని బీజేపీ నేతలు దింపుడుకల్లం ఆశతో తమిళనాడువైపు చూస్తూనే ఉన్నారు.. ఇదిలా ఉండగానే మొన్న సినిమా నటుడు విజయ్ కరూర్ లో ఏర్పాటు చేసిన టీవీకే పార్టీ రాజకీయ సభలో తొక్కిసలాట జరిగి 40 మందికి పైగా మరణించగా వందమందికి పైగా గాయపడ్డారు.. ఇది రాజకీయ సభలకు సంబంధించి దేశంలోనే అతి పెద్ద దుర్ఘటనగా చెబుతున్నారు.. అయితే ఈ ప్రమాద సంఘటన తరువాత బీజేపీ జాతీయ నాయకత్వం ఎంపీ హేమామాలిని సారధ్యంలోని ఎనిమిది మంది ఎంపీలతో ఒక కమిటీని వేసింది. తెలుగుదేశం.. శివ సేన వంటి ఎన్డీయే భాగస్వామ్య పార్టీలకూ ఈ కమిటీలో స్థానం కల్పించిన బీజేపీ అక్కడి పరిస్థితిని అధ్యయనం చేస్తోంది. ఇదిలా ఉండగా విజయ్ సభలో జరిగిన ప్రమాదాన్ని సైతం రాజకీయంగా ఎలా వాడుకోవాలన్నదానిగురించి బీజేపీ యోచన చేస్తోంది. అన్నా డీఎంకేతో పొత్తు పెట్టుకుని 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఇరవై స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 2. 62 శాతం ఓట్లు తెచ్చుకుని కేవలం నాలుగు స్థానాల్లోనే గెలిచింది. ఇప్పుడు కూడా బీజేపీకి అన్నా డీఎంకేతో వెళ్లడం మినహా మరో మార్గం లేకుండా పోయింది.. ఈ విజయ్ సభ ప్రమాదాన్ని సైతం బీజేపీ రాజకీయంగా వినియోగించుకునే అవకాశాన్ని అన్వేషిస్తోంది. ప్రాంతీయ పార్టీలు ప్రజలను ఓటర్లుగా వాడుకుని లబ్ధిపొందుతారుతప్ప వారి యోగ క్షేమాలు.. భద్రతా ఏమాత్రం పట్టించుకోవు అనే అంశాన్ని జనంలోకి తీసుకెళ్లే అంశాన్ని పార్టీ పరిశీలిస్తోంది. ఈ ప్రమాదాన్ని సామాజిక అంశంగా మార్చుకుని రాజకీయంగా లబ్ధిపొందడానికి ఉన్న అన్ని అవకాశాలను బీజేపీ వెతుకుతోంది.. ఇకనైనా రాష్ట్రంలో అన్నా డీఎంకేతో కలిసి అధికారంలోకి వస్తుందా చూడాలి..

# 2026 ఫిబ్రవరికి ముందే హెచ్-1బీ వీసాల్లో మార్పులు




**ఇంటర్నెట్‌డెస్క్:** హెచ్-1బీ వీసాల విషయంలో అమెరికా కఠిన చర్యలు తీసుకుంటోంది. ఇటీవల వాటి ఫీజును 215 డాలర్ల నుంచి లక్ష డాలర్లకు పెంచుతూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. తాజాగా అమెరికా వాణిజ్య మంత్రి హొవార్డ్ లుట్నిక్ కీలక వ్యాఖ్యలు చేశారు. 2026 ఫిబ్రవరికి ముందే ఆ వీసాల జారీ ప్రక్రియలో గణనీయమైన మార్పులు ఉంటాయని వెల్లడించారు. పాత విధానంలో లోపాలు ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఇటీవల ట్రంప్ ప్రకటించిన వీసా ఫీజు ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించింది. హెచ్-1బీ వీసాపై విధించిన లక్ష డాలర్ల రుసుము వార్షిక ఫీజు కాదని, దరఖాస్తు చేసుకొనే సమయంలో కట్టాల్సిన వన్‌టైమ్ ఫీజు మాత్రమేనని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ వన్‌టైమ్ లక్ష డాలర్ల రుసుము ఇకపై కొత్తగా హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసుకునేవారికే అమలుచేస్తామని, ప్రస్తుత వీసాదారులకు, రెన్యూవల్‌కు వర్తించదని చెప్పారు. దీనిని ఉద్దేశించి వాణిజ్య మంత్రి మాట్లాడారు. “2026 నుంచి ఈ ప్రక్రియ అంతా అమల్లోకి వస్తుంది. నా అంచనా ప్రకారం ఇప్పుడు.. 2026లో గణనీయమైన మార్పులు ఉంటాయి” అని పేర్కొన్నారు. లక్ష డాలర్ల ఫీజు కారణంగా రానున్న రోజుల్లో ఆ వీసాపై వచ్చే వారి సంఖ్యలో మార్పు ఉంటుందని అంచనా వేశారు. లాటరీ విధానంలో కూడా మార్పులు ఉండొచ్చనేలా వ్యాఖ్యలు చేశారు. ఒక దేశం లాటరీ ద్వారా నైపుణ్యం కలిగిన కార్మికులను తెచ్చుకోవడం ఏంటని ప్రశ్నించారు. పాత వీసా విధానంలో లోపాలున్నాయని, ఫలితంగా అనుభవం లేని టెక్ కన్సల్టెన్సీలు దేశంలో కుటుంబాలతో సహా ప్రవేశించాయని అసంతృప్తి వ్యక్తంచేశారు. నిపుణులైన కార్మికులు మాత్రమే దేశంలోకి వచ్చేలా అమెరికా ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేస్తోందని ఇప్పటికే వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. హెచ్-1బీ కోసం ప్రస్తుతమున్న లాటరీ విధానాన్ని మార్చాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ భావిస్తోంది. అధిక నైపుణ్యం కలిగిన విదేశీయులను మాత్రమే అనుమతించడం, అమెరికన్లకు ప్రాధాన్యం కల్పించే ఉద్దేశంతో వీటిని రూపొందించినట్లు తెలుస్తోంది. ఉద్యోగి వేతనస్థాయిని అనుసరించి రిజిస్ట్రేషన్‌లో ప్రాధాన్యం కల్పించడం, వేతన వర్గీకరణ (ఒకటి నుంచి నాలుగు) ఆధారంగా దరఖాస్తులను విభజించడం వంటి చర్యలు తీసుకోనున్నారు.

**వీసాలపై అమెరికా కాంగ్రెస్‌లో మరో బిల్లు..**

హెచ్-1బీ, ఎల్-1 వీసాలను సంస్కరించాలని, విదేశీ ఉద్యోగుల నియామకం విషయంలో కఠిన నిబంధనలు ఉండాలని పలువురు యూఎస్ సెనెటర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు సెనెటర్లు చక్ గ్రాస్లీ, డిక్ డర్బిన్ బిల్లును ప్రవేశపెట్టారు. కార్పొరేట్ దుర్వినియోగాన్ని అరికట్టి అమెరికా ఉద్యోగులను రక్షించడమే లక్ష్యమని ఈసందర్భంగా వారు వెల్లడించారు.

## 2023లో పెరిగిన సైబర్ నేరాలు.. తగ్గిన హత్యలు: ఎన్‌సీఆర్బీ రిపోర్ట్



న్యూఢిల్లీ: నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో 2023 నేరాల రిపోర్టును రిలీజ్ చేసింది. దేశంలో 2023లో 27,721 మర్డర్ కేసులు నమోదు అయినట్లు ఆ నివేదిక పేర్కొన్నది. 2022తో పోలిస్తే ఇది 2.8 శాతం తక్కువ అని తెలిసింది. అయితే ఎస్టీలపై నేరాలు పెరిగినట్లు ఎన్‌సీఆర్‌బీ ఆందోళన వ్యక్తం చేసింది. ఆ ఏడాదిలో ఎస్టీలపై 28 శాతం నేరాల సంఖ్య పెరిగినట్లు చెప్పింది. ఇక సైబర్ నేరాల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. 2023లో సైబర్ నేరాల సంఖ్య 31.2 శాతం పెరిగినట్లు రిపోర్టులో పేర్కొన్నారు. ఆ ఏడాది 86,420 సైబర్ నేరాలు నమోదు అయ్యాయి. 2022లో ఆ సంఖ్య 65,893గా ఉంది. 2022లో దేశవ్యాప్తంగా 28,522 మర్డర్ కేసులు నమోదు అయినట్లు ఎన్‌సీఆర్బీ రిపోర్టులో పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ప్రతి లక్ష మంది జనాభా ఆధారంగా నేరాల రేటును విశ్లేషిస్తారు. దేశంలో జువినైల్ నేరాల సంఖ్య కూడా పెరిగింది. 2023లో దేశవ్యాప్తంగా 31,365 జువినైల్ కేసులు నమోదు అయ్యాయి. 2022తో పోలిస్తే ఆ కేసుల సంఖ్య 2.7 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీలో జువినైల్ క్రైం అత్యధికంగా ఉన్నది. దేశవ్యాప్తంగా 2022లో 6.9గా ఉన్న జువినైల్ నేరాలు సంఖ్య 2023లో 7.1 శాతానికి పెరిగినట్లు ఎన్‌సీఆర్బీ డేటా పేర్కొన్నది.

# భారత్ విషయంలో ట్రంప్ తప్పు చేస్తున్నారు అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు



**వాషింగ్టన్:** రష్యా నుంచి చమురు కొనొద్దన్న తన హెచ్చరికలను పట్టించుకోని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు భారత్‌తో వ్యవహరిస్తున్న తీరుపై సొంతదేశం నుంచే అనేక విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు జాన్ బోల్టన్ సైతం ట్రంప్ చర్యలపై మండిపడ్డారు. ఈ విషయంలో రష్యా నుంచి పెద్ద మొత్తంలో చమురు కొనుగోలు చేస్తున్న చైనాను వదిలేసి.. కేవలం భారత్‌పైనే ఆంక్షలు విధించడాన్ని తప్పుపట్టారు. చైనా, రష్యాను వదిలేసి భారత్‌పై మాత్రమే సుంకాలు విధించటం ఏమిటని ప్రశ్నించారు. ఈ సుంకాలను వాణిజ్యం గురించి కాకుండా వ్యక్తిగత కక్షతో విధిస్తున్నట్లు ఉందన్నారు. సరిగ్గా ఆలోచించకుండా ట్రంప్ తీసుకున్న నిర్ణయాల వల్ల అమెరికా ముఖ్యమైన వ్యూహాత్మక భాగస్వామిని కోల్పోయే ప్రమాదం ఉందని జాన్ బోల్టన్ ఆందోళన వ్యక్తం చేశారు. ట్రంప్ కొన్ని లక్ష్యాలతో రెండోసారి అధికారంలోకి వచ్చారని..వాటిని నెరవేర్చుకోవడం కోసం దేనికైనా సిద్ధమైపోతున్నారని ఆరోపించారు. అమెరికా రాజకీయాల్లో ఆయన ఏమాత్రం ఆమోదయోగ్యం కాని విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అమెరికాలో గతంలో ఎప్పుడూ ఈ విధంగా జరగలేదని.. భవిష్యత్తులో మళ్లీ ఈ పరిస్థితులు రావద్దని కోరుకుంటున్నట్లు తెలిపారు.

# పాఠశాల భవనం కూలి ఒకరు మృతి.. శిథిలాల కింద చిక్కుకుపోయిన 65 మంది విద్యార్థులు



ఇండోనేసియాలో ప్రమాదం చోటు చేసుకుం ది. నిర్మాణంలో ఉన్న ఓ స్కూల్ బిల్డింగ్ కుప్ప కూలిపోయింది ఈ ఘటనలో ఓ విద్యార్థి మృతి చెందగా.. 65 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు. జావాలోని సిడోర్జో పట్టణంలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. పట్టణంలో ఇస్లామిక్ పాఠశాల భవనం నిర్మాణం చేపడుతు న్నారు. అయితే, సోమవారం మధ్యాహ్నం సమయంలో అందులోని విద్యార్థులు ప్రార్థనల కోసం గుమిగూడారు. ఆ సమయంలో భవనం ఒక్కసారిగా కుప్పకూలిపోయింది. అప్రమత్తమైన స్థానికు లు అధికారులకు సమాచారం ఇచ్చారు. అనంతరం శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించేందుకు రంగంలోకి దిగారు. దాదాపు 70 మందిని స్థానికులు రక్షించారు. సుమా రు 65 మంది దాకా విద్యార్థులు శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. విద్యార్థులంతా 12 నుంచి 17 ఏండ్ల వయసు గలవారే అని స్థానిక మీడియా నివేదించింది. విషయం తెలియగానే విద్యార్థుల తల్లిదండ్రులు ఘటనాస్థలికి చేరుకున్నారు.

## త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఉదాహరణ




**ఇంటర్నెట్‌డెస్క్:** త్రివిధ దళాలను ఉద్దేశించి మంగళవారం దిల్లీలో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీల మధ్య సమన్వయం ఎంతో కీలకమన్నారు. మారుతున్న యుద్ధరీతులకు అనుగుణంగా అన్ని విభాగాలు కలిసి పనిచేయాలని సూచించారు. త్రివిధ దళాల అద్భుత కలయికకు ఆపరేషన్ సిందూర్ ఓ ఉదాహరణ అని చెప్పారు. “మన సాయుధ దళాలు ఎన్నో సంవత్సరాల అనుభవంతో ఆడిట్ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతకాలంలో అవన్నీ అనుసంధానమై ఉండటం ముఖ్యం. విడివిడిగా పనిచేయడం వల్ల నిర్ణయం తీసుకోవడం సవాలుగా మారుతుంది. ఒక సమగ్ర వ్యవస్థ సైన్యం విశ్వాసాన్ని పెంచుతుంది. నేటి ప్రపంచంలో మనం సైబర్ దాడులు, సమాచార యుద్ధ ముప్పును ఎదుర్కొంటున్నాం. దాంతో త్రివిధ దళాల పనిని సమన్వయం చేసే వ్యవస్థను మనం అభివృద్ధి చేసుకోవాలి. అందుకోసం రక్షణశాఖ నుంచి సాధ్యమైన మద్దతు లభిస్తుంది. అలాగే చర్చలు ఉండాలి. ఆ చర్చల వేళ నాయకత్వ పాత్ర చాలా ముఖ్యమైంది. ఈ సంస్కరణలు ఎందుకు అవసరమో ప్రతి అడుగులోనూ స్పష్టంచేయాల్సి ఉంటుంది. ప్రతి సంస్కరణ ప్రాధాన్యాన్ని ఉద్యోగి అర్థం చేసుకున్నప్పుడే అది విజయవంతమవుతుంది. ఇతర దేశాల నుంచి ఉత్తమ పద్ధతులను మనం అందిపుచ్చుకోవచ్చు. అదే సమయంలో ప్రతి దేశానికి కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఉంటాయి. వాటి ఆధారంగానే పరిష్కారాలు ఉండాలి” అని మంత్రి వెల్లడించారు.

## మన మిత్ర దేశాలు ప్రతిసారీ సాంకేతికతను పంచుకోవు



**ఇంటర్నెట్ డెస్క్:** మేక్ ఇన్ ఇండియాలో భాగంగా దేశీయంగా ఆయుధాలు, క్షిపణుల తయారీని ప్రోత్సహించాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఎయిర్ మార్షల్ ఏకే భారతి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ పరిస్థితులు ఎప్పుడూ ఒకేలా ఉండవని.. మన మిత్ర దేశాలు ఎల్లవేళలా మనతో సాంకేతికతను పంచుకుంటారనే నమ్మకం లేదన్నారు. కాబట్టి భవిష్యత్తు యుద్ధాల్లో విజయం సాధించాలంటే దేశీయంగా ఆయుధ తయారీ మరింత పెంచడమే మార్గమన్నారు. దీనికోసం దేశంలో పరిశోధనలు, అభివృద్ధిని వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఏరో టెక్ ఇండియా 2025 కార్యక్రమంలో ప్రసంగించిన భారతి ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం స్వదేశీ ఆయుధ తయారీ చాలా తక్కువ మొత్తంలో.. నెమ్మదిగా కొనసాగుతోందని ఎయిర్ మార్షల్ భారతి అన్నారు. ఇలాగేఉంటే భవిష్యత్తులో ఇతర దేశాలతో పోటీపడడం కష్టమవుతుందన్నారు. భవిష్యత్తు యుద్ధాలలో గెలుపొందాలంటే కీలకమైన సాంకేతిక పరిజ్ఞానాలలో వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని సాధించాలని.. ఇందుకు భారత్ మరింత దూకుడుగా వ్యవహరించాల్సి ఉందన్నారు. పరిశోధనలు, ఆవిష్కరణలు మరింత వేగవంతమవ్వాలని సూచించారు. స్వదేశీ ఆయుధాలను అభివృద్ధి చేయడానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికీ అది చాలా నెమ్మదిగా జరుగుతుందన్నారు. డ్రోన్లు, మానవరహిత వ్యవస్థలు, ఏఐ సాంకేతిక భవిష్యత్తును శాసిస్తాయని.. రోబోలు మానవులతో కలిసి పోరాడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో స్వదేశీ ఆయుధాల శక్తిని ప్రపంచదేశాలు చూశాయని.. అదేవిధంగా మరిన్ని ఆయుధాల తయారీకి నడుం బిగించాలన్నారు. ఇతర దేశాల నుంచి ఆయుధాలు దిగుమతి చేసుకోడాన్ని తగ్గించుకోవాలని సూచించారు. దేశంలో యుద్ధ విమానాలు, ఎయిర్ టు ఎయిర్ క్షిపణులు, స్టాండ్ ఆఫ్ ఆయుధాల కొరత తీవ్రంగా ఉందన్నారు. భవిష్యత్తు పరిస్థితులను దృష్టిలోఉంచుకొని వాటి తయారీకి చర్యలు తీసుకోవాలని.. రక్షణరంగాన్ని మరింత పటిష్టం చేసుకోవాలని పేర్కొన్నారు.

## బీహార్‌లో 7.42 కోట్ల ఓటర్లు.. సిర్ ప్రక్రియ విజయవంతమైందన్న ఈసీ



**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో.. ఆ రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను ఇవాళ రిలీజ్ చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నేపథ్యంలో వెల్లువెత్తిన అభ్యర్థనలకు స్పందించిన ఎన్నికల సంఘం, అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత ఇవాళ రాష్ట్ర ఓటర్లకు చెందిన తుది జాబితాను ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికలకు చెందిన తేదీలను వెల్లడించే సమయం ఆసన్నమవుతున్న నేపథ్యంలో.. బీహార్‌కు చెందిన చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ఓటర్ల జాబితా గురించి ఫేస్‌బుక్ అకౌంట్‌లో ప్రకటన చేశారు. voters.eci.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ప్రజలు తమ పేర్లను పరిశీలించుకోవచ్చు అని సోషల్ మీడియా పోస్టులో ఎన్నికల సంఘం అధికారి పేర్కొన్నారు. బీహార్ ఓటర్ల జాబితా సవరణ పేరుతో ఎన్నికల సంఘం భారీగా ఓట్లను తొలగించినట్లు విపక్షాలు విమర్శించి విషయం తెలిసిందే. సుమారు 65 లక్షల మంది ఓటర్లను తొలగించినట్లు సిర్ ప్రక్రియ ప్రారంభంలో ఈసీ పేర్కొన్నది. సిర్ విధానాన్ని విపక్షాలు వ్యతిరేకించాయి. కానీ ఎన్నికల సంఘం మాత్రం ఓటర్లకు చెందిన కొత్త లిస్టును రిలీజ్ చేసింది. బీహార్‌లో మొత్తం 7.42 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు తేల్చారు. బీహార్‌లో సిర్ ప్రక్రియ విజయవంతమైనట్లు ఈసీ అధికారులు ప్రకటించారు. తుది జాబితాకు చెందిన సమాచారం డిజిటల్ రూపంలో కూడా రాజకీయ పార్టీల వద్ద అందుబాటులో ఉంటుందని ఈసీ చెప్పింది. రాజ్యాంగంలోని 326 ఆర్టికల్ ప్రకారం బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ చేపట్టినట్లు ఈసీ తన ప్రకటనలో పేర్కొన్నది. పాట్నా నుంచి కొత్తగా 1.63 లక్షల ఓటర్లు జత కలిసినట్లు తెలుస్తోంది.

## ఎక్కాడో తగ్గాలో... నెగ్గాలో

# దీటీజ్ చంద్రబాబు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన నేత. ఆయన పార్టీని గత నాలుగు దశాబ్దాల నుంచి ఒంటిచేత్తో నడిపిస్తున్నారు. నాలుగుసార్లు అధికారంలోకి తేగలిగారు. కూటమితో నెగ్గారని కొందరు విమర్శించవచ్చు కానీ, ఆ కూటమిలోని మిత్ర పక్షాల ఇగోలను సంతృప్తి పరుస్తూ, వారు నొచ్చుకోకుండా నిర్ణయాలు తీసుకుంటూ తాను అనుకున్న పనులు చేసుకుంటూ ముందుకు వెళ్లే నేతల్లో చంద్రబాబు నాయుడు ముందుంటారు. ఎందుకంటే చంద్రబాబు నాయుడుకు రాజకీయాలు ఎలా ఉంటాయో తెలుసు. తమ బలం.. ఎదుటి వారి బలహీనత.. ప్రత్యర్థికి అందిపుచ్చుకునే అవకాశం ఇవ్వకపోడం వంటి వాటిల్లో చంద్రబాబును మించిన నాయకుడు మరొకరు ఉండరు. నిజానికి ఎన్నడూ లేనిది కూటమి ప్రభుత్వానికి అధినేతగా ఉన్న చంద్రబాబు నాయుడు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తన పరిధిలో ఉన్నంత వరకూ కూటమిలోని మిత్ర పక్షాలకు తగిన గౌరవంతో పాటు వారికి అవసరమైన అన్ని రకాలుగా పదవులు ఇవ్వడంలో చంద్రబాబు నాయుడు వెనకాడరు. కేంద్ర ప్రభుత్వంలో అధికారాన్ని పంచుకున్నా మోదీని ఇబ్బంది పెట్టకుండా తన మద్దతు అవసరం అని తెలిసినప్పటికీ కేవలం రెండు కేంద్ర మంత్రి పదవులతోనే సరిపెట్టుకున్న చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి అసవరమైన నిధులను, ప్రాజెక్టులను తేవడంలో కొంత సక్సెస్ అయ్యారు. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో జరగాలంటే కేంద్రంతో కయ్యం కంటే స్నేహం మంచిదని భావించి గొంతెమ్మ కోరికలకు పోకుండా తగ్గి ఉంటూ అన్నీ తెచ్చుకుంటున్నారు. తాజాగా అసెంబ్లీలో జరిగిన పరిణామాలకు చంద్రబాబు నాయుడు బాధ్యుడు కారు. బొండా ఉమామహేశ్వరరావు కానీ, నందమూరి బాలకృష్ణ కానీ చేసిన వ్యాఖ్యలు కూటమిలోని మిత్రపక్షాలను ఇబ్బందిపెట్టే విధంగా ఉన్నాయి. అందుకే చంద్రబాబు నాయుడు తానే నడుంబిగించారు. నిన్న మధ్యాహ్నం మూడు గంటలకు జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇంటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెళ్లారు. వైరల్ ఫీవర్ బాధపడుతూ హైదరాబాద్ లోని తన నివాసంలో ఉన్న పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరామర్శించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, నందమూరి బాలకృష్ణ చిరంజీవి పై చేసిన కామెంట్స్ పై కూడా ఆయన వివరణ ఇచ్చినట్లు తెలిసింది. పవన్ కల్యాణ్ మనసు నొచ్చుకోకుండా చంద్రబాబు తగ్గి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏడు పదులు దాటిన వయసులో ఆయన తనవద్దకు రావడంతో పవన్ కల్యాణ్ కూడా కూల్ అయినట్లు తెలిసింది. దటీజ్ చంద్రబాబు.



### రికార్డుల నుంచి తొలగింపు

హిందుపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తాను చేసిన వ్యాఖ్యలను సాధారణ కామెంట్స్ గానే తీసుకున్నారు. పైగా తాను అన్నదాంట్లో తప్పేముందని ప్రశ్నించినట్లు తెలిసింది. తాను ఉన్న మాటలే మాట్లాడానని, అక్కడ జరిగిన విషయాన్ని కొందరు సభ్యులు సభతో పాటు ప్రజలను తప్పుదోవ పట్టిస్తుంటే తాను ఉండబట్టలేక నిజం చెప్పాల్సి వస్తుందని టీడీపీ నాయకత్వం ముందు తన వాదనను వినిపించినట్లు సమాచారం. వాస్తవానికిశాసనసభలో బాలయ్యచేతనే తాను చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రయత్నం చేశారని తెలిసింది. అయితే అందుకు బాలకృష్ణ అంగీకరించలేదని పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డుగా చెబుతున్నారు.అందుకే ఇక కామినేని శ్రీనివాస్ చేత శాసనసభలో జీరో అవర్ లో ఇటీవల తన సభలో ప్రస్తావించిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిప్యూటీ స్పీకర్ ను కోరారు. తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి కనుక ఆ వ్యాఖ్యల సందర్భంగా జరిగిన వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించాలని టీడీపీ నాయకత్వం కామినేని శ్రీనివాస్ చేత చెప్పించినట్లు తెలిసింది. దీంతో కామినేని శ్రీనివాస్ విజ్ఞప్తితో సభలో చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించారు. మొత్తం సినీరంగంపై చేసిన వ్యాఖ్యలను అసెంబ్లీ రికార్డుల నుంచి తొలగించారు. రికార్డుల నుంచి సినీరంగంపై వ్యాఖ్యల తొలగింపును జనసేన పార్టీ కూడా స్వాగతించడం విశేషం. అంటే బాలకృష్ణ చిరంజీవిపై చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. మరొకవైపు సీనియర్ నేత గోరంట్ల బుచ్చయ్య చౌదరి కూడా నందమూరి బాలకృష్ణ ఎవరినీ అవమానించలేదని అన్నారు. గత ప్రభుత్వంలో నలిగిన ప్రతి సినిమా వాడి కోసం ఆయన గళమెత్తారన్నారు. ఆ ఆవేశం ఎవరిమీద కాదు.. టాలీవుడ్ గౌరవం కోసమేనని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి బాలకృష్ణను వెనకేసుకొచ్చే ప్రయత్నం చేశారు. అయితే బాలకృష్ణ వ్యాఖ్యలు అప్పటికే రాజకీయదుమారం కావడంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసెంబ్లీలో ప్రకటనచేయాల్సి వచ్చింది. కూటమి ప్రభుత్వం ఒక టీమ్ అని, టీమ్‌లో ఏ ఒక్కరు తప్పు చేసినా చాలా నష్టం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యేలు పర్సనల్ అజెండాలు పెట్టుకుని మాట్లాడితే మన లక్ష్యానికి విఘాతం కలుగుతుందని అన్నారు. నందమూరి బాలకృష్ణ తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోబోనని చెప్పడంతోనే కామినేనిని సహకారంతో ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించారు. తాను కూడా సభలో అందరితో పాటు బాలకృష్ణకు కూడా పరోక్షంగా వార్నింగ్ ఇచ్చినట్లయిందని అంటున్నారు.

# డిజిటల్ బుక్‌లో వైసీపీపైనే ఫిర్యాదులు

**గుంటూరు :** తెలుగుదేశం పార్టీ తమ నేతలు, కార్యకర్తలపై జరిగిన దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ బుక్ తీసుకొచ్చింది. అందులో అన్నీ రాసుకుని వడ్డీతో సహా బాకీ తీర్చేస్తామని మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల సమయంలో పలుమార్లు చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ తీసుకొచ్చింది. వైసీపీ నేతలు, కార్యకర్తలు, మద్దతుదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వేధింపులను ఇందులో నమోదు చేయాలని మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల వైసీపీ డిజిటల్ బుక్ యాప్ లాంచ్ చేయడం తెలిసిందే.ఏపీ మాజీ మంత్రి విడదల రజనీకి వైసీపీ డిజిటల్ బుక్‌లో షాక్ తగిలింది. చిలకలూరిపేటలోని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం ఆదివారం నాడు వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా విడదల రజినిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రావు సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ, ‘2022లో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని నవతరం పార్టీ ఆఫీసుతో పాటు, నా ఇల్లు, కారుపై మాజీ మంత్రి విడదల రజినీ దాడి చేయించారు. ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని వైసీపీ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి వైసీపీ డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు చేశానని’ వివరించారు.డిజిటల్ బుక్ యాప్ ద్వారా ఫిర్యాదు అనంతరం వచ్చిన టికెట్‌ను చూపించారు. తనకు కనుక జగన్ న్యాయం చేస్తే.. వైసీపీ నేతలు, కార్యకర్తలకు ఈ డిజిటల్ బుక్ యాప్ ద్వారా న్యాయం అందుతుందని నమ్మకం కలుగుతుందన్నారు రావు సుబ్రహ్మణ్యం. ఇందులో ఫిర్యాదు చేస్తే న్యాయం జరుగుతుందని అందరికీ దీనిపై నమ్మకం కలుగుతుందని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం వ్యాఖ్యానించారు.వాస్తవానికి మాజీ మంత్రి విడదల రజిని చిలకలూరిపేటలోని తన ఇంటి వద్ద, వైసీపీ నాయకులు, శ్రేణులతో కలిసి వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌ను ఆవిష్కరించడం తెలిసిందే. ఇప్పుడు ఆమె మీద నియోజక వర్గం నుంచి ఫిర్యాదు రావడంతో వైసీపీ శ్రేణులు కంగుతిన్నాయి. దీనిపై వైసీపీ అధిష్టానం ఏం చర్యలు తీసుకుంటుందా అనేది ఉత్కంఠ రేపుతోంది.ఈ సందర్భంగా విడదల రజిని మాట్లాడుతూ?.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నేతలు ఎదుర్కొంటున్న అన్యాయం, వేధింపులు, కక్షలు, తప్పుడు కేసులు వీటికి ఒక సమాధానం, సాక్ష్యం కావాలి అని పార్టీ అధినేత వైఎస్ జగన్ జూఖీఅఖ డిజిటల్ బుక్ ప్రారంభించారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో వైసీపీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న అన్యాయాలకు సమాధానం ఈ డిజిటల్ బుక్ ద్వారా దొరుకుతుందన్నారు. ఈ డిజిటల్ బుక్ వైసీపీ కార్యకర్తలకి జగనన్న ఇస్తున్న భరోసా, అభయం అని పేర్కొన్నారు.



# పేర్ని నానికి నో ఆప్షన్

**విజయవాడ :** మాజీ మంత్రి పేర్ని నాని విషయంలో జగన్ తిరిగి తన నిర్ణయం మార్చుకున్నారని తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నాని ప్రత్యక్ష రాజకీయాల నుంచి తప్పుకున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ పేర్నినాని పోటీ చేయాలని జగన్ ఆదేశించినట్లు తెలిసింది. గత ఎన్నికల్లో పేర్ని నానికి బదులు ఆయన కుమారుడు పేర్నిసాయి కృష్ణమూర్తి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2029 ఎన్నికల్లో పేర్ని నానిని పోటీ చేయాలని ఇటీవల పేర్నినానికి గట్టిగా జగన్ చెప్పినట్లు తెలిసింది. పేర్నినాని కొంత తటపటాయించినా వచ్చే ఎన్నికలు కీలకమని, ఈసారి మాత్రం మీరే పోటీ చేయాలంటూ పేర్ని నానిని ఉద్దేశించి కొంత గట్టిగానే చెప్పినట్లు సమాచారం. దీంతో అందుకు పేర్ని నాని కూడా అంగీకరించినట్లు తెలిసింది. పేర్ని నాని తండ్రి పేర్ని కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఉండేవారు. ఆయన తదనంతరం రాజకీయ వారసత్వాన్ని అందిపుచ్చుకున్న పేర్ని నాని కాంగ్రెస్ పార్టీలో కొనసాగారు. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా మచిలీపట్నం నియోజకవర్గం నుంచి పోటీ చేసిన పేర్ని నాని విజయం సాధించారు. అనంతరం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మరణానంతరం జగన్ పార్టీలో చేరారు. అప్పటి నుంచి జగన్ వెంటే ఉన్నారు. పేర్ని నాని 2014 ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి కొల్లు రవీంద్ర చేతిలో వైసీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 ఎన్నికల్లో తిరిగి పేర్ని నాని వైసీపీ నుంచి గెలిచారు. కొల్లు రవీంద్రను ఓడించారు. తర్వాత పేర్ని నాని జగన్ మంత్రివర్గంలో సినిమాటోగ్రఫీ మంత్రిగా పనిచేశారు పేర్నినాని మంచి వాగ్దాటి ఉన్న నేతగా పార్టీలో పేరుపొందారు. కాపు సామాజికవర్గానికి చెందిన పేర్ని నాని తన తండ్రి రాజకీయ వారసత్వాన్ని కొనసాగిం చడానికి రాజకీయాల్లోకి వచ్చారంటారు. ఆయన తన మాటలతో 2024లో తన కుమారుడు మచిలీపట్నంలో ఓటమి పాలయిన తర్వాత రాష్ట్రంలోనూ వైసీపీ అధికారం కోల్పోయిన పిదప పార్టీకి మౌత్ పీస్ గా తయారయ్యారు. అంశం ఏదైనా పేర్ని నాని మాట్లాడే మాటల్లో ఖచ్చితత్వం ఉంటుందని అంటారు. ఆయన తన వాగ్దాటితో అధికార పక్షంపై విరుచుకుపడతారు. ప్రధానంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ పైనా, చంద్రబాబుపైనా విమర్శలు చేస్తూ పార్టీ క్యాడర్ లో పేరు తెచ్చుకున్నారు. అందుకే జగన్ వచ్చే ఎన్నికల్లో తనకు అండగా ఉండేదుకు పోటీ చేయాల్సిందేనని ఖచ్చితంగా చెప్పడంతో పేర్ని నాని కూడా అందుకు అంగీకరించినట్లు చెబుతున్నారు. సో.. వచ్చే ఎన్నికల్లో పేర్ని నాని పోటీ చేయడం కోసమే యాక్టివ్ అయ్యారని చెబుతున్నారు.



## నిధులిచ్చి ఏపీని ఆదుకోండి

-మొదటిపేజీ తరువాయి

సభ్యులు సానా సతీష్ బాబు కేంద్రమంత్రి చంద్రశేఖర్ ఎంపీలు సీఎం రమేష్ మాగంటి శ్రీనివాసులు రెడ్డి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వాగతం పలికారురాయలసీమలో హార్టికల్చర్, ఉత్తరాంధ్రలో కాఫీ పంట ఉత్పత్తులు, జీడి, కొబ్బరి తోటలు, కోస్తాంధ్రలో ఆక్వా కల్చర్‌ను ప్రోత్సహించేలా ప్రణాళికలు రూపొందించినట్లు సీఎం తన విజ్ఞాపన పత్రంలో పేర్కొన్నారు. ఈ రంగాల్లో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం పూర్వోదయ పథకంలో నిధులు కేటాయిస్తే మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి వివరించారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎకనమిక్ డెవలప్మెంట్ కు పూర్వోదయ పథకం అమలు ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. వెనుక బడిని ప్రాంతాల ఆర్థిక అభివద్ధికి దోహదం చేసేలా ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించాలని సీఎం చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ ను కోరారు. అనంతరం కేంద్ర జలశక్తి శాఖామంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. పోలవరం పనుల పురోగతిని గురించి కేంద్రమంత్రికి సీఎం వివరించారు. సీఎం చంద్రబాబు వెంట పార్లమెంట్ సభ్యులు రాజ్యసభ సభ్యులు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు

## మత్స్యకారులకు మంత్రి అచ్చెన్న కీలక సూచన

**అమరావతి :** చేపల వేట సమయంలో చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని మత్స్యకారులకు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, మత్స్య శాఖాల మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. శ్రీలంక నావికా దళం విడుదల చేసిన ఏపీకి చెందిన నలుగురు మత్స్యకారులు మంగళవారం అమరావతిలో మంత్రి అచ్చెన్నాయుడు కలిశారు. తమ విడుదల కోసం ప్రభుత్వం చేసిన కృషి చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. శ్రీలంక నుంచి ఈ మత్స్యకారులు.. కాకినాడ స్వస్థలం చేరుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు చిత్రపటానికి వారు పాలాభిషేకం చేసి.. ఆనందం వ్యక్తం చేశారు. తమ విడుదలకు సహాయ సహకారాలు అందించిన మంత్రి అచ్చెన్నాయుడికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**ఇంతకీ ఏం జరిగిందంటే..**

కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు.. ఈ ఏడాది ఆగస్టు మాసం ప్రారంభంలో వ్యాపార నిమిత్తం తమిళనాడులోని నాగపట్టణం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో వారు.. శ్రీలంక ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రవేశించారు. దీంతో వారిని శ్రీలంక నావిక దళ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఈ అంశాన్ని మత్స్యకారుల కుటుంబ సభ్యులు.. రాజ్యసభ సభ్యుడు, టీడీపీ నేత సానా సతీష్ ద్వారా వ్యవసాయ, మత్స్య శాఖల మంత్రి అచ్చెన్నాయుడి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లారు. సీఎం చంద్రబాబు వెంటనే రంగంలోకి దిగి.. న్యూఢిల్లీలోని ఏపీ రెసిడెన్స్ కమిషనర్ అర్జా శ్రీకాంత్‌కు కీలక ఆదేశాలు జారీ చేశారు. న్యూఢిల్లీలోని శ్రీలంక ఉన్నతాధికారులతో వరుస భేటీలు నిర్వహించి.. వారిని విడుదల చేసేందుకు మార్గాన్ని సుగమం చేశారు. అనంతరం వారు ఇటీవల న్యూఢిల్లీ చేరుకున్నారు. ఆ తర్వాత వారి స్వస్థలం కాకినాడకు చేరుకున్నారు. వారు ఇంటికి చేరుకోవడంతో.. ఆ కుటుంబ సభ్యుల్లో ఆనందం వెల్లువిరిసింది. దాంతో తమ విడుదలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా మత్స్యకారులు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.

## సమర్థ పాలనకు..
## అసమర్థ పాలనకు తేడాను ప్రజలకు వివరించాలి

-మొదటిపేజీ తరువాయి

వివరించాలి. జీఎస్టీ సంస్కరణలతో కలిగే లాభాలను ప్రజలకు తెలపాలి. ప్రజలు మనవైపు ఉంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. కూటమిగా ఉన్నాం.. అద్భుత విజయాన్ని కట్టబెట్టారు. అంతకుమించిన స్థాయిలో మళ్లీ విజయం దక్కేలా కూటమి పార్టీలు బలపడాలి” అని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## నా బీసీ’ మాటలు అర్ధరహితం..

-మొదటిపేజీ తరువాయి

వైసీపీ పాలనలో హత్య చేస్తే, ఆయన కుటుంబానికి జరిగిన అన్యాయానికి కూటమి ప్రభుత్వం మేలు చేస్తుంటే వైసీపీ అడ్డుకుంటోందని మండిపడ్డారు. దీన్ని బట్టి వైసీపీకి బీసీల పట్ల ప్రేమ ఎంత అనేది అర్థం అవుతోందన్నారు. జగన్ పాలనలో అన్ని ముఖ్యమైన పదవుల్లో గానీ, అఖరికి పార్టీ పదవుల్లో కూడా అగ్రవర్ణలతో, వారి సంబంధించిన సామాజికవర్గంతో ప్రభుత్వాన్ని నడిపారని విమర్శించారు. వైసీపీ రౌడీల చేతుల్లో, వైసీపీ ఆరాచక శక్తుల చేతుల్లో చంద్రయ్య బలయ్యాడని.. అన్యాయంగా బలైన చంద్రయ్య కుమారుడికి ఉద్యోగం ఇస్తామంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. దీనికి వైసీపీలో బీసీలు అని చెప్పుకుంటున్న నాయకులు అందరూ కూడా సమాధానం చెప్పాల్సిందే అని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీలో బీసీలకు న్యాయం జరిగే పరిస్థితి లేనేలేదన్నారు. గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి కేవలం నామమాత్రంగా కుర్చీలకు పరిమితం చేశారని మండిపడ్డారు. కొంతమందికి కుర్చీలు కూడా లేకుండా చేసి బీసీ కార్పొరేషన్ చైర్మన్లను అవమానించిన వైసీపీ తీరును ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని ఆయన అన్నారు. సీఎం చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు సామాజిక గౌరవం పెంచే విధంగా ప్రజలందరూ కూడా ఆలోచన చేయాలన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ఏ రాష్ట్రంలో కూడా మద్యం దుకాణాలు బీసీలకు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వంలో గౌడ కులస్తులకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం, బలహీన వర్గాలు ఆర్థికంగా బలపడాలనే కాంక్ష తెలుగుదేశం పార్టీ నాయకత్వంలో ఏవిధంగా ఉందో.. కూటమి ప్రభుత్వ ఆలోచన ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. బీసీల హక్కులను కాపాడేందుకు త్వరలో ఒక చట్టాన్ని తీసుకొస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.

## ‘ఏపీలో యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన’




**తాడేపల్లి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యథేచ్ఛగా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతుందన్నారు వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌రెడ్డి. ప్రభుత్వాన్ని కోర్టులు చీవాట్లు పెట్టినా ధోరణిలో మార్పు రావడం లేదన్నారు. ఈరోజు(మంగళవారం, సెప్టెంబర్ 30వ తేదీ) తాడేపల్లి వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యాలయం నుంచి సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ‘ అధికారం చేతిలో ఉందని తప్పుడు కేసులు పెడితే సహించేది లేదు. కోర్టుల దృష్టికి తీసుకెళ్తాం. పోలీసులు తమ పరిధి దాటి వ్యవహరిస్తే చర్యలు తప్పవు. రూల్స్‌ని అతిక్రమిస్తే కోర్టులు చూస్తూ ఊరుకోవు. పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయి. సవీంద్ర కేసులో ఆయన భార్య ఫిర్యాదు చేస్తే కనీసం ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేయలేదు. కోర్టు ఆదేశాలను కూడా పోలీసులు ఉల్లంఘించారు. అధికార పార్టీ నేతల చేతిల్లో కొందరు పోలీసులు కీలు బొమ్మలా మారారు. అధికారం శాశ్వతం కాదని పోలీసులు గుర్తిస్తే మంచిది. తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పోలీసులే న్యాయ నిర్ణేత లుగా మారి, తీర్పులు ఇవ్వటం మానుకోవాలి’ అని హెచ్చరించారు.

## సంపాదకీయం

# రక్తదానం ఆరోగ్యానికి ప్రయోజనకరం

అన్ని దానాల కంటే ముఖ్యమైనది రక్తదానం. చావుతో కొట్టు మిట్టాడుతున్న మనిషిని బతికిస్తుంది రక్తం. జాతీయ స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంను ప్రతి సంవత్సరం అక్టోబరు 1 న జరుపు కుంటారు. 1975లో స్వరూప కృష్ణన్, డాక్టర్ జె.జి జోలీల చొరవతో ఈ ఈ కార్యక్రమం ప్రారంభమయింది. ఈ సందర్భంగా రక్తం అంటే ఏమిటి.. రక్తదానం ఎలా చేయాలి.. ఎవరు రక్తదానానికి అర్హులు.. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలేమిటి అనే విషయాలను తెలుసుకుందాం..రక్త దానం చేయాలంటే చాలామంది ముందుకు రారు. రక్తం తగ్గితే తమ ఆరోగ్యానికి ప్రమాదమని భయపడు తుంటారు. అయితే దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన రావాలి. ఎంత రక్తం బయటికి పోతే అంత స్వచ్ఛమైన రక్తం మళ్లీ తయారవుతోంది. దీంతో మనిషి మరింత ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు చెబుతున్నారు. కారల్ ల్యాండ్ స్టీనర్ అనే వైద్య శాస్త్రవేత్త 1900 సంవత్సరంలో రక్తాన్ని తొలిసారిగా వర్గీకరించాడు. తన పరిశోధనల్లో నాలుగు రక్త వర్గాలను కనుగొన్నాడు. అవి %–ూ, దీ, ూదీ, ా% అనే వర్గాలుగా విభజించాడు. ఆ తర్వాత వీటిని మళ్లీ ప్రతి గ్రూపులోనూ నెగిటివ్, పాజిటివ్ గా వర్గీకరణ చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయడానికి వీలుకాదు. శరీరంలో అత్యంత కీలకమైన ద్రవరూప కణజాలం రక్తమే. మొత్తం శరీర బరువులో ఎనిమిది శాతం బరువు రక్తానిదే. రక్తాన్ని పరిశీలించా లనుకుంటే పరీక్ష నాళికలో వేసిన కొంత సేపటికే అది మూడు పొరలుగా విడిపోతుంది. ఈ మూడింటిలో ఎక్కువ మందం ఉన్న పొర, ఎండుగడ్డి రంగులో, పారదర్శకంగా పైకి తేలుతూ కనిపిస్తుంది. దీనిని "ప్లాస్మా" అంటారు. దీని దిగువన, అతి తక్కువ మందంతో ఉండే తెల్లటి పొర తెల్లరక్త కణాలు. అట్టడుగున దరిదాపు ప్లాస్మా లేయర్ ఉన్నంత మందంగానూ ఎర్రటిపొర ఎర్రరక్త కణాలుగా గుర్తించవచ్చు. రక్తంలో మొత్తం 4000 విభాగాలున్నా అందులో ముఖ్యమైనవి నాలుగు మాత్రమే. ఇవి ఎముక మజ్జలో ఎప్పటికప్పుడు తయారవు తుంటాయి. అయితే దాతలు ఎవరైనా సరే రక్తాన్ని దానం చేసి, మరొకరి ప్రాణాలను కాపాడొచ్చు. రోగ నివారణ కోసం, ప్రమాదాల సమయంలో, విపత్కర ఆరోగ్య పరిస్థితుల్లో బాధితుల శరీరంలో రక్తం తగినంతగా లేకపోతే మరొకరి నుంచి రక్తాన్ని ఎక్కిస్తుంటారు. ఇలా ఒకరి రక్తం మరొకరికి ఇచ్చే విధానమే రక్తదానం. ఇలా రక్తదానం చేయడం కేవలం సేవ మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి బాధ్యత. రక్తాన్ని తీసుకొనే వ్యక్తిని "గ్రహీత" అని, ఇచ్చే వ్యక్తిని "దాత" అని అంటారు. ఒ గ్రూప్ రక్తం కలిగిన వారిని "విశ్వదాత" అని, ఎబి . గ్రూపుల రక్తం కలిగినవారిని "విశ్వ గ్రహీత" అని అంటారు. తగినంత ఆరోగ్యంగా ఉంటూ 16 నుంచి 60 సంవత్సరాల వయసు లోపల ఉన్నవారెవరైనా రక్తదాతలు కావొచ్చు.. 45 కేజీల కంటే అధిక శరీర బరువు కలిగిన వారు, రక్తపోటు, నాడీ రేటు, గుండె కొట్టుకునే స్థితి, సాధారణంగా ఉన్నవారు రక్తాన్ని దానం చేయవచ్చు. ఒక వ్యక్తి ప్రతి 3–4 నెలలకు ఒక్కసారి రక్తాన్ని దానం చేయొచ్చు. 18 ఏళ్లు నిండిన వారు జీవిత కాలంలో 168 సార్లు రక్తదానం చేయొచ్చు. ఈ లెక్కన ప్రతి ఒక్కరూ 672 మంది ప్రాణాలు కాపాడొచ్చు. రక్తాన్ని సేకరించిన తర్వాత 35 నుంచి 45 రోజుల పాటు నిల్వ చేస్తారు. ఈ రక్తాన్ని మూడు రూపాల్లో విభజిస్తారు. రెడ్ సెల్స్, ప్లాస్మా, ప్లేట్లెట్స్ అనే ఈ మూడు రకాలని ముగ్గురికి వారి వారి అవసరాలను బట్టి అందిస్తారు. రక్తం అవసరమైన వారికే కాదు. దానిని దానం చేసే దాతలకూ ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. రక్తదాతలకు సాటి మనుషుల ప్రాణాలు కాపాడే అవకాశం లభిస్తుంది. ఇది సాటిలేని సంతృప్తిని ఇస్తుంది. రక్తదానం చేసేవారిలో గుండెకు సంబంధించిన రోగాలు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. తరచూ రక్తదానం చేయడం వల్ల శరీరంలో ఉత్పత్తయ్యే ఇనుము శాతం పూర్తి నియంత్రణలో ఉండడమే దీనికి కారణం. రక్తదానం క్యాన్సర్ బారిన పడే అవకాశాల్ని దాదాపుగా తగ్గిస్తుంది. రక్తదానం చేసేవారికి తమ శరీరానికి సంబంధించిన అనేక రకాలైన రక్త పరీక్షలను పూర్తిగా, ఉచితంగా చేసుకునే అవకాశం దొరుకుతుంది. దీనివల్ల రక్తదానం చేసేవారు తమకు తాము ఆరోగ్య వంతులుగా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకునే సదుపాయం ఉంది. రక్తదానం చేయడం వల్ల శరీరంలోని కేలరీలు ఖర్చు అవుతాయి. దీంతో బరువు పెరిగే ప్రమాదం నుంచి సులభంగా తప్పించుకోవచ్చు. కొవ్వు తగ్గుతుంది. రక్తపోటు నియంత్రణలో ఉండి, శరీరం ఫిట్‌గా ఉంటుంది. ఎర్ర రక్తకణాల్లో చెడు, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి రక్తదానం చాలా ఉపయోగకరం. శరీరంలో ఇనుము స్థాయిని సమతుల్యం చేస్తుంది. రక్తంలో ఎక్కువగా ఐరన్ ఉంటే గుండెకు హాని చేస్తుంది. కార్డియో వాస్కులర్ వ్యాధులను నివారించేందుకు రక్తదానం ఉపకరిస్తుంది. మహిళల్లో వయస్సు పెరిగిన తర్వాత రుతుస్రావం పూర్తిగా నిలిచి పోయినప్పుడు (మెనోపాజ్ సమయంలో) వారి శరీరంలో నిల్వ ఉండే ఐరన్ స్థాయిని సమతుల్యం చేసుకోవ డానికి రక్తదానం చేయడం చాలా మేలు కలిగిస్తుంది. ఏటా మన దేశంలో 4 కోట్ల యూనిట్ల రక్తం అవసర మవుతుంటే, అందుబాటులో ఉన్నది కేవలం 40 లక్షల యూనిట్లు మాత్రమే.మానవ రక్తానికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేదు. రక్తదానం చేయడమంటే ఓ ప్రాణాన్ని కాపాడడమే. ప్రతీ రెండు సెకన్లకు దేశంలో ఎక్కడోచోట ఒకరికి రక్తం అవసరమవుతుంది. ప్రతి రోజూ కనీసం 38,000 మంది రక్తదాతల అవసరం ఉంది. అత్యధికంగా కోరుకునే రక్తం "ఒ" గ్రూప్ దేశంలో ఏటా కొత్తగా 10 లక్షల మంది క్యాన్సర్ బాధితులుగా తేలుతున్నారు. కీమోథెరపీ చికిత్స సందర్భంగా తరచూ వారికి రక్తం అవసరం ఉంటుంది. రక్తదాన ప్రక్రియ పావుగంటలో పూర్తవుతుంది. మన శరీరంలో 10 యూనిట్ల రక్తం ఉంటే, సుమారుగా 1 యూనిట్ రక్తాన్ని దానం చేయవచ్చు. దాని వల్ల దాత శరీరానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఆరోగ్య వంతుడైన దాత ప్రతీ 56 రోజులకు ఒకసారి ఎర్ర రక్తకణాలను డొనేట్ చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన దాత కనీసం 7 రోజుల విరామంతో సంవత్సరానికి 24 సార్లు ప్లేట్‌లెట్స్ దానం చేయవచ్చు. రక్తం కోసం ప్రతిరోజు ఎంతో మంది ఎదురు చూస్తున్నారు. తలసేమియా లాంటి డేంజర్ వ్యాధి గ్రస్తులకైతే ప్రతి 15 రోజుల కోసారి బ్లడ్ ఎక్కించక పోతే బతకడం కష్టం. కనుక ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి, సాటి మనుషులను బతికించుకుందాం.

# శాపంగా మారుతున్న వృద్ధాప్యం!



బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. 'ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట.మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యము లేదా ముసలితనము మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరము రోగనిరోధక శక్తిని క్రమక్రమముగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యముగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికీ ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు కుంటున్నారు. 1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతి ఏటా అక్టోబర్ 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్య రాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60 ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకింతం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపు తున్నాయి. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్ళకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే, ఈ చట్టాలు అమలుకు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశ కావడంతో– వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసు కోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటు లోకి రావడంతో ఆయుర్ధాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధిక మవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటి స్థానంలో ఉంది. ఇక్కడ 60 ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షల మంది ఉన్నారు. 80 ఏళ్లకు పైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండి పోతాయట! అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమ పూర్వక పలకరింపు, ఆదరణ, అభిమానాలే తప్ప– ఆడంబరాలు, విలాసాలు కాదు. వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాల లోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందను కుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకని వారు మరచి పోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టు కుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసు కుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై 'హెల్పేజ్ ఇండియా' వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగు చూశాయి. సొంత కుటుంబ సభ్యులనుంచే నిరాదరణ ఎదురవుతోందంటూ 56 శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంట గలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. 'తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టం'గా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు. గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధపడుతున్నారని జాతీయ నమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటుకావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే– రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొంద గలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

# శరన్నవరాత్రుల ప్రాశస్త్యం



ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ నవమి వరకూ దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయి. నవరాత్రులలో చివరి రోజు.. అంటే ఆశ్వయుజ శుక్లపక్ష నవమిని "మహర్నవమి" అంటారు. "దుర్గాష్టమి", "విజయదశమి" లాగే "మహర్న వమి" కూడా అమ్మవారికి విశేషమైన రోజు. మహర్నవమి నాడు అమ్మవారిని "అపరాజిత"గా పూజిస్తారు. మహిషాసు రమర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. శరన్నవరాత్రులలో అత్యంత ప్రధానమైనది మహా నవమి. చివరి మూడు రోజులైనా అమ్మవారిని పూజించాలని దేవీ భాగవతంలో పేర్కొన బడింది. జగజ్జనని ఆరాధన తొమ్మిది రోజులు చేయడం శ్రేష్టం కాగా, చేయలేని వారు సప్తమి నుండి మూడు రోజులు త్రిరాత్ర వ్రతమని పూజలు చేస్తారు. అది కూడా కుదరని పక్షంలో మహా నవమి రోజైనా తప్పక అమ్మవారిని పూజించాలి. దసరా పూజలకు ఇదే ప్రధానం. విజయ దశమి పూజ అనేది పున: పూజ, ఉద్వాసన మాత్రమే అని నిర్ణయ సింధువులో స్పష్టంగా తెలియ జేయబడినది. కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్ మొదలైన ప్రదేశాల్లో మహర్నవమి రోజున "కన్యా పూజ" నిర్వహిస్తారు. నవరాత్రులను పురస్కరించుకుని తొమ్మిదిమంది కన్యా రూపాలు సంకేత పూర్వకంగా ప్రాతినిధ్యం వహిస్తుండగా ఆ శక్తి స్వరూపాలను ఆరాధిస్తారు. అమ్మవారికి అభిషేకం చేసి ముఖాన కుంకుమ దిద్ది, కొత్త బట్టలు సమర్పిస్తారు. ఇంకొన్ని ప్రాంతాల్లో మహర్నవమి నాడు సువాసిని పూజ, దంపతి పూజ జరుపు కుంటారు.ఇతర రాష్ట్రాల్లో దుర్గాష్టమి రోజున ఆయుధ పూజ చేయగా కేరళ రాష్ట్రంలో మాత్రం మహర్నవమి నాడు ఆయుధ పూజ చేసే సంప్రదాయం కొనసాగుతోంది. క్షత్రియులు, కార్మికులు, వాహనదారులు, కులవృత్తులవారు ఆయుధపూజను నిర్వహిస్తారు. నవరాత్రులు ముఖ్యంగా మహర్నవమి సందర్భంగా మైసూరు మహారాజా ప్యాలెస్ ను మహాద్భుతంగా అలంకరిస్తారు. అమ్మవారి దేవాలయాల్లో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ఈ మహర్న వమి రోజున దేవీ ఆలయాలు భక్తులరద్దీతో కిక్కిరిసి ఉంటా యి. విజయవాడ, కలకత్త, ఉజ్జయిని తదితర ప్రాంతాల్లో ఉన్న కనకదుర్గ ఆలయాలకు దేశం నలుమూలల నుండీ లక్షలాది మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుంటారు. సింహ వాహనారూఢై, ఉగ్రరూపంతో, అష్టభుజాలతో పాశం, అంకు శం, త్రిశూలం మొదలైన ఆయుధాలను ధరించి దర్శనమిచ్చే మహాశక్తిని పూజిస్తే శత్రుభయం ఉండదని విశ్వాసం. అన్ని అవతారాలలోనూ ఆది పరాశక్తి దుష్ట రాక్షసులను సంహరిం చింది ఆశ్వయుజ శుద్ధ నవమి నాడే. భగీరథుడు గంగను భువి నుంచి దివికి తెచ్చింది కూడా ఈనాడే. ఈ రోజు మరొక విశేషం ఆయుధ పూజ. దుర్గాష్టమి, విజయదశమి లాగే 'మహర్నవమి' కూడా అమ్మవారికి విశేషమైన రోజు మహిషాసుర మర్దినిగా అలంకరించి ఆరాధిస్తారు. అమ్మ దుర్గాదేవి అనేకావతారాల్లో అపరాజితాదేవి దుర్మార్గులను ఓడించి సన్మార్గులకు సుఖజీవనాన్ని అందించే అవతారం అపరాజిత – అంటే ఏవరి చేతా ఓడించబడనిది అని అర్థం. సర్వమంగళ మాంగల్యే శివే సర్వార్థ సాధికే శరణ్యే త్ర్యంబకే దేవి నారాయణి నమోస్తుతే... అంటూ అమ్మలగన్న అమ్మ మూల పుటమ్మ ను ఆరాధించిన వారికి, మహర్నమి నాడు అమ్మను స్తుతించినవారికి సకల వ్యాధుల బారినుండి కాపాడి సంపూర్ణ ఆరోగ్యాన్నిస్తుంది, అపమృత్యువును పోగొడుతుంది, పరిపుష్టికరమైన ఆహారాన్నిస్తుంది, సకలసంపదల నిస్తుంది.

# అసత్యాలపై న్యాయస్తానంలో కూటమి ప్రభుత్వానికి చెంప దెబ్బ

**పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు**

**అక్రమ నిర్బంధన అంతిమ విజయం న్యాయనీదే**



**రాయచోటి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా రిపోర్టర్ రాణా ప్రతాప్)** పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక అక్రమ కేసు నిర్బంధించే 71 రోజులు జైల్లో ఉంచారు చివరికి న్యాయస్థానంలో విజయం మిథున్ రెడ్డి గారిది. అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ మీడియాతో మాట్లాడుతూ. అసత్యాలపై న్యాయస్థానం గట్టి చెంపదెబ్బ.మద్యం అక్రమ కేసులో మిథున్ రెడ్డి పాత్రపై కనీసం ప్రాథమిక ఆధారాలు కూడా లేవని న్యాయస్థానం స్పష్టంగా తెలిపింది.ఎవరైనా ఇచ్చిన స్టేట్మెంట్లు ఆధారంగా మాత్రమే కేసులు నమోదు చేసి రిమాండ్‌లో ఉంచలేం" అని స్పష్టమైన వ్యాఖ్యలతో బెయిల్ మంజూరు చేసిన తీర్పు సంచలనమైంది. పచ్చమీడియా దౌర్భాగ్యంప్రధాన పేజీల్లో పెద్ద పెద్ద శీర్షికలతో ప్రచారం చేసిన పచ్చ మీడియా పరిస్థితి ఇప్పుడు ఏమైందో.కథలు అల్లడం సులువు. కానీ న్యాయస్థానం ముందు ఆధారాలు చూపడం కష్టం" అని మరోసారి రుజువైంది. తప్పుడు వార్తలతో పెద్దిరెడ్డి కుటుంబం ప్రతిష్టను దెబ్బతీయాలన్న దురుద్దేశంతో కాగితాల్లో అక్షరాలు నింపిన మీడియా, న్యాయస్థానంలో మాత్రం ఒక్క ఆధారాన్ని కూడా చూపించలేక పోయింది.రాజకీయ కుట్ర ఫల యత్నం.పెద్దిరెడ్డి కుటుంబం గ్రామస్థాయి నుంచి బలమైన వర్గం కలిగి ఉందన్న అసూయతో, వారిని అంచివేయాలన్న కుట్రలో ఈ కేసులు ఒక భాగం.71 రోజులు జైలులో ఉంచడం ద్వారా తాత్కాలికంగా రాజకీయ సంతృప్తి పొందినా, సత్యం అణగదు, న్యాయం వంగదు అన్నట్టుగా ఇప్పుడు బూమరాంగ్. అయ్యింది .ప్రజాస్వామ్యంలో అంతిమ విజయం రాజ్యాంగానిదే. తప్పుడు కేసులు పెట్టి పైశాచిక ఆనందాన్ని పొందుతున్న కూటమి ప్రభుత్వం చేసిన తప్పులకు తప్పకుండా శిక్షా అనుభవించక తప్పదు అని వైఎస్ఆర్సిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్. వైఎస్ఆర్సిపి నాయకులు అనిల్. సురేష్ కుమార్ రెడ్డి. శివారెడ్డి.పాల్గొన్నారు

# భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన అర్బన్ సీఐ లింగప్ప మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి





**బద్వేల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** మంగళవారం నాడు భగత్ సింగ్ జయంతి, దసరా పండుగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ బద్వేలు పట్టణ కమిటీ అధ్వర్యంలో భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక బిజివేముల వీరారెడ్డి విద్యాసంస్థల క్రీడా మైదానం నందు భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ ను బద్వేలు అర్బన్ సి ఐ లింగప్ప,మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి గార్లు టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ యువతకు ఉత్సాహభరితంగా, స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ టోర్నమెంట్ డివైఎఫ్ఐ వారు నిర్వహించడం అభినందించదగ్గ విషయం అన్నారు.మానసిక,శారీరక దృఢత్వానికి క్రీడలు చాలా అవసరం అని,యువత చెడు వ్యసనాల వైపు వెళ్లకుండా మంచి ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు. డివైఎఫ్ఐ వారు నిర్వహిస్తున్న భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ జయప్రదం కావాలని ఆకాక్షిస్తున్నామన్నారు. గొప్ప గొప్ప మహనీయుల జీవితాలను స్పూర్తిగా తీసుకుని యువత సన్మార్గంలో నడవాలని అన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని మాట్లాడుతూ డివైఎఫ్ఐ సంఘము పోరాటాలే కాక యువతను చైతన్యవంతం చేయడానికి క్రీడా పోటీలు, ఆటలు వంటివి నిర్వహించడం జరుగుతుందని అన్నారు.స్వాతంత్ర పోరాట అమరుల స్పూర్తితో వారి ఆశయాలతో డివైఎఫ్ఐ యువజన సంఘం ముందుకు వెళ్లడం జరుగుతుంది అన్నారు. భగత్ సింగ్ క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన జట్టులకు విన్నర్,రన్నర్ కు ప్రైజ్ మని ప్రముఖుల చేతుల మీదుగా అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, యంపెర్లు నజీమ్ భాష, వెంకటసుబ్బారెడ్డి,శివ, సునీల్ డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష-కార్యదర్శులు షేక్ మస్తాన్ షరీఫ్, షేక్ ఆదిల్, పట్టణ నాయకులు యువరాజు, ఓబుల రెడ్డి,సుధాకర్, సుబ్రహ్మణ్యం, నాగేంద్ర, సురేష్ మరియు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలోపే కుల గణన చేపట్టాలి రాజకీయ పార్టీల, బీసీ సంఘాల నాయకుల డిమాండ్






**గుంతకల్లు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లులో సిపిఐ పార్టీ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి గోపీనాథ్ అధ్యక్ష తన అన్ని రాజకీయ పార్టీల తో పాటు బీసీ సంఘాలు మరియు నాయకుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చడం జరిగింది. ఇందులో సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి.జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బిసి నాయకులు,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ బి. గోవింద్, వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షులు ఎల్లప్ప,సుంకప్ప, బి.మహేష్,సూరి, తెలుగుదేశం మైనార్టీ నాయకులు ఫ్రూట్ మస్తాన్, శంషుద్దీన్,పజులు, వైసీపీ పార్టీ మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఖలీల్. బషీద్, వైసిపి పార్టీ కోఆప్షన్ నెంబరు మహబూబ్,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ బి.సురేష్, జిలాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఆలమ్ నవాజ్, ఫిరోజ్ ఖాన్,కాంగ్రెస్ పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ నబి రసూల్, కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ దౌల్తాపురం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తంగరం.రామంజినేయులు, బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శ్రీనివాస్ రాజ్, కురువ సంఘం పట్టణ అధ్యక్షులు సోమశేఖర్,మందాలప్ప, మల్లికార్జున,బసిరెడ్డి, యాదవ్ సంఘం అధ్యక్షులు రామ్ రాజు,రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవేంద్రప్ప,రవి, అడ్వకేట్ బార అసోసియేషన్ నాయకులు నాగ శేషు, ఖాజా గరీబ్ నవాజ్ కమిటీ అధ్యక్షు లు మాలిక్ సాహెబ్,నాయిని బ్రాహ్మన్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కట్కే సంఘం పట్టణ అధ్యక్షు లు హీరోలాల్,వడ్డే సంఘం నాయకులు సుబ్బరాయుడు, క్రిస్టియన్ ఫోరం సంఘం నాయకులు పాల్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ, కర్ణాటక,బీహార్,రాష్ట్రాల తరహాలో జనగణన తో పాటు, కుల గణన చేసి జనాభాకు తగిన రిజర్వేషన్లు ప్రకటించి, స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని ముక్తకంఠంతో నాయకులు డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రం తెలంగాణలో కుల గణన చేసి బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించారు.కానీ మన రాష్ట్రంలో కుల గణన చేయనందువల్ల గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నిక ల్లో 35% బీసీలకు ఉన్న రిజర్వే షన్ శాతాన్ని 25 శాతానికి తగ్గించి 16 వేల 500 మంది బిసి ప్రజా ప్రతినిధులు ఎన్నిక కాకుండా పోవడం జరిగింది. గతంలో ఉన్నప్పుడు ఎన్టీఆర్ గారు బీసీలకు ప్రాధాన్యత ఇచ్చారు.కానీ ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో కులగనన చేపట్ట డానికి బిజెపి అడ్డుకట్ట వేస్తుం దని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని రాజకీయ పార్టీలు కుల గణనకు మేము వ్యతిరేకం కాదు,అని ప్రకటిస్తున్నప్పటికీ దానిని ఆచరణలో బిజెపి ప్రభుత్వము పెట్టడం లేదు, అందువల్లనే ప్రభుత్వం పైన ఒత్తిడి తేవడానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాలు బీసీ ప్రజాప్రతినిధులు సమైక్యమై సదస్సులు రౌండ్ టేబుల్ సమావేశాలు జరపవలసిన పరిస్థితి ఏర్పడినది అందులో భాగంగానే 4వ తారీఖు అనంతపురంలో పెద్ద ఎత్తున చేపడుతున్న బీసీ సదస్సుకు తరలి రావాలని వక్తలు కోరారు.కుల గణన చేపట్ట కుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి పూనుకుంటే,అవసరమైతే న్యాయస్థానాలు కూడా ఆశ్రయి స్తామని బీసీ నాయకు లు ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణసహాయ కార్యదర్శి ఎస్ ఎండి గౌస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కె.దేవేంద్ర,ఏఐటియుసి మండల కార్యదర్శి జి. ఈశ్వరయ్య,సిపిఐ పట్టణ కార్యవర్గ సభ్యులు దాసరి శ్రీనివాసులు,ప్రజానాట్యమం డలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య,సిపిఐ పట్టణ సమితి నాయకులు డైమండ్ నూర్,మధుబాబు,ఏఐఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వినోదు మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా లోని దర్గా మిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఘనంగా కోనసాగుతున్న దేవి శరన్నవరాత్రులు



**సెప్టెంబర్30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )**పూర్ణకుంభంతో మంత్రికి ఘన స్వాగతం పలికిన ఆలయ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు. దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు ఉదయం అధికారిక లాంఛనాలతో స్థానిక శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పట్టు వస్త్రాల సమర్పించిన అనంతరం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఆనం. కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజా ప్రతినిధులు, దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ సిబ్బంది. దర్శనం అనంతరం వేదపండితుల చేత వేదాశీర్వచనం అందుకున్న మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. భక్తుల విశ్వాసానికి కేంద్ర బిందువుగా నెల్లూరు జిల్లా దర్గామిట్ట లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం.

## బిగుడికల్ మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**ఏమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 30)**:మండలం పరిధిలోని గుడికల్ గ్రామంలో భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలి చనిపోయిన లక్ష్మీకాంత్ (70), నాగరాజు (50) వారి భౌతికకాయాలను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి నివాళులర్పించారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను పరామర్శించారు. అనంతరం మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపి ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు, అతని అధ్యక్షులు మహేష్, గుడికల్ గ్రామ టిడిపి నాయకులు దేవదాస్, తదితరులు ఉన్నారు.

## గోడ కూలి ఇద్దరి మృతి



**ఎమ్మిగనూరుప్రజా జ్యోతి (సెప్టెంబర్ 30)** :ఎమ్మిగనూరు మండలంలో విషాదం నెలకొంది. గుడికల్లో గ్రామం లో గత కొన్ని రోజులగా వర్షాలతో పాత గోడ కుప్పకూలింది. అర్ధరాత్రి రేకుల షెడ్డుపై కూలిన గోడ కారణంగా నాగరాజు (45) అక్కడికక్కడే మృతి చెందగా, కుమారుడు లక్ష్మీనరసింహ (14) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో ఇద్దరు లక్ష్మమ్మ, రాజు, తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మిగనూరు తాసిల్దార్ శేష ఫణి, మృతుల, గాయాల వారిని పరామర్శించి ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామని తెలిపారు.

## కలెక్టర్ హిమాన్షు శుక్లా గారిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**సెప్టెంబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ హిమాన్షు శుక్లా గారిని మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని కలెక్టరేట్ కు వచ్చిన ఎంపీకలెక్టర్ కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి.. కలెక్టర్ తో భేటీ అయ్యి జిల్లా అభివృద్ధిపై చర్చించారు. జిల్లా సమస్యలను, చేపట్టాల్సిన అంశాలు, పెండింగ్ విషయాలపై మాట్లాడారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మూలపేట లోని ప్రముఖ వేణుగోపాల స్వామి ఆలయంను సందర్శించిన మంత్రి,

**పూర్ణకుంభంతో మేళతాళాల మధ్య మంత్రి ఆనం కు ఘనంగా స్వాగతం పలికిన ఆలయ అర్చకులు**



**సెప్టెంబర్ 30 నెల్లూరు జిల్లా ప్రతినిధి ( ప్రజాజ్యోతి)** స్థానిక మూలపేటలోని వేణుగోపాల స్వామి దేవాలయాన్ని సుమారు 16.7 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పునః నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. వచ్చే నెల 29 తేదిన శ్రీశ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి చేతుల మీదుగా పునర్నిర్మాణ కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపిన మంత్రి.ఆలయ పునర్నిర్మాణ పనులను మరియు ప్రణాళికలను కూలంకుశంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేసిన మంత్రి. కార్యక్రమానికి హాజరైన స్థానిక ప్రజాప్రతినిధులు, ఇంజినీరింగ్ సిబ్బంది, దేవాదాయ శాఖ అధికారులు,ఆలయ ఈఓ, సిబ్బంది.

# దళిత వాడల పైన వివక్ష చూపిస్తే సహించం

**బద్వేల్ సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో లక్ష్మీ పాలెం దళిత వాడలను సందర్శించారు. ఈ సందర్భంగా బద్వేల్ పట్టణ కార్యదర్శి పెదుళ్ళపల్లి బాలు మాట్లాడుతూ. .బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ పాలెం రెండో వార్డులో అక్కడ అనేక సమస్యలు ఉన్నప్పటికీ మున్సిపాలిటీ అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు కనీసం తాగడానికి నీళ్లు కూడా ఇవ్వడం లేదు వీధిలైట్లు లేకపోవడం చిమ్మ చీకటిలో దళితవాడలు ఉండడం బాధాకరమన్నారు బద్వేల్ పట్టణం 130 కోట్లతో బాగా అభివృద్ధి చేస్తున్నామని చెపుతున్నా అధికారులు దళిత వాడలను పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు వేలకు వేలు వారిచేత నీటి పన్నులు ఇంటి పన్నులు కట్టించుకుంటూ కనీసం తాగడానికి నీళ్లు ఇవ్వకపోవడం దుర్మార్గమని మున్సిపాలిటీ అధికారులు బద్వేలంతా బాగా శుభ్రంగా ఉందని గొప్పలు చెప్పుకుంటున్న అధికారులు దళిత వాడలు ముస్లిం మైనార్టీ బడుగు బలహీన వర్గాలు నివాసం ఉన్నచోట పర్యటన చేయాలి అక్కడ ఉన్నటువంటి సమస్యలను సత్వరం పరిష్కరించాలని నాలుగు రోడ్లు శుభ్రంగా ఉన్నాయంటూ రోజు చెప్పుకుంటున్న మున్సిపాలిటీ అధికారులు వార్డులలో ఉన్నటువంటి డ్రైనేజీ నీళ్లు కరెంటు సరిగ్గా పేద ప్రజలకు అందుతున్నాయా లేదా గమనించాల్సిన అవసరం ఉందని తక్షణం లక్ష్మి పాలెం దళితవాడలకు తాగునీరు అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు నీళు కరెంటు సరిగ్గా పేద ప్రజలకు అందతున్నాయా లేదా



గమనించాల్సిన అవసరం ఉందని తక్షణం లక్ష్మి పాలెం దళితవాడలకు తాగునీరు అందించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు పడిగే వెంకటరమణ. పట్టణ సహాయ కార్యదర్శి నాగరాజు కార్యవర్గ సభ్యులు మునిరత్నం లక్ష్మి పాలెం వాసులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ మాట్లాడే తీరు... సమాజం సిగ్గుపడేలా ఉంది.....

ముప్పిడి నాగేశ్వరరెడ్డి

**జి.కొండూరు:(సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తూ.....జోగి రమేష్....ఈ మధ్య అనేక సందర్భాలలో మాట్లాడుతున్న తీరు సమాజాన్ని తీవ్రంగా కలవర పెడుతోందన్నారు. ఆయన మాటలు ఎప్పుడూ ఎదుటివారిని కించపరిచేలా, అసభ్యంగా, ఆగౌరవంగా ఉండటం గమనించదగ్గ విషయం అన్నారు.ప్రజాస్వామ్యంలో అభిప్రాయ భేదాలు సహజమే కానీ, ఇతరులను అవమానించే రీతిలో మాట్లాడటం ఒక ప్రజా ప్రతినిధి స్థాయికి తగదని,ముఖ్యంగా, మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలు జోగి రమేష్ అసంస్కృత ప్రవర్తనకు నిదర్శనం అన్నారు.ఇటువంటి వ్యాఖ్యలు సమాజంలో గౌరవం పొందలేవని,శాసనసభ సభ్యుని గౌరవాన్ని దిగజార్చేలా ప్రవర్తించే నాయకులను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని,సమయానుకూలంగా ప్రజలు తగిన తీర్పు ఇస్తారని అయన తెలిపారు.



# మాజీ డిసిసిబి ఛైర్మన్ కరాటం.

రాంబాబును, కలిసిన
నీటి సంఘం అధ్యక్షులు పాదం. ప్రసాద్,,

**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 30** పోలవరం మండలం, పోలవరం గ్రామ పరిధిలో గల కొత్తూరు చెరువు నీటి సంఘం అధ్యక్షులు మరియు సభ్యులు మంగళవారం నాడు రాష్ట్ర జనసేన నాయకులు, మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం. రాంబాబును, ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలసి కొత్తూరు చెరువుకు సంబంధించిన పనుల గురించి ఆయనకు వివరించారు. అనంతరం నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ మాట్లాడుతూ. ఇసుక కాలువకు పడిన గండ్లు శాశ్వత మరామ్మత్తులు చేయుట కడెమ్మ కాలువకు పూడిక మరియు జంగిల్ తీయుట మంగళవారి కురివిడి రిపేరు చేయుట జోడిమళ్ళ కురివిడి చెక్ డ్యామ్ నిర్మాణం చేయుట కర్రి పంపు బోదికి చెక్ డ్యామ్ నిర్మాణం చేయుట,కడెమ్మ కాలువ నుండి కృష్ణారావుపేట పుంత రోడ్డుకు లింకు కలుపుట రోడు నుండి గాడాల చెరువుకు రోడ్డు పొడిగించుట.కృష్ణారావుపేట బాడవ రోడ్డు నుండి కామాయమ్మ చెరువు తూము మరామ్మత్తులు చేయుట కొత్తూరు చెరువు పూడిక తీయుట, జంగిల్ మరియు గట్టు గ్రావెల్ వేయుటు పైన వివరించిన పనులకు సత్వరమే నిధులు ఇప్పించవలసినదిగా కరాటం రాంబాబును నీటి సంఘం అధ్యక్షులు కోరారు. అనంతరం కరాటం రాంబాబు సంబంధిత మంత్రి తో మాట్లాడి నిధులను విడుదల చేయవలసిందిగా ఆయనను కోరారు. మంత్రి సానుకూలంగా



స్పందించారని కరాటం రాంబాబు, నీటిపారుదల సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్ కు తెలియజేశారు.

# నా మందిరము సమస్త జనులకు ప్రార్ధనా మందిరం అనబడును.

**పోడూరు సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి న్యూస్ :** దేవుని మందిరము సమస్త జనులకు ప్రార్ధన మందిరము అనబడునని దైవజనులు సిహెచ్ విజయబాబు అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం గుమ్ములూరు పంచాయతీ పరిధి రావి గొప్పలో అత్యంత సుందరంగా నిర్మించిన నూతన యేసు క్రీస్తు వారి ప్రార్థనా మందిరాన్ని మంగళవారం దైవజనులు, సంఘవిశ్వాసులు ప్రార్ధనలు,యేసుక్రీస్తు కీర్తనలతో ప్రతిష్టించారు. ఈ నూతన మందిర ప్రతిష్ట మహోత్సవానికి మాజీ మంత్రి,పోలిట్ బ్యూరో సభ్యులు,శాసనసభ హక్కుల కమిటీ చైర్మన్,ఆచంట నియోజకవర్గం శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయులు,టిడిపి యువ నాయకులు ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన మందిర ప్రతిష్ట మహోత్సవ శుభాకాంక్షలు సంఘవిశ్వాసులకు దైవజనులకు తెలియజేశారు. యేసుక్రీస్తు వారి నూతన మందిర ప్రతిష్ట మహోత్సవానికి హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన ప్రత్యేక అతిథి ఇవాంజెలిస్ట్, హైకోర్టు అడ్వకేట్,సిఓసి,చెల్ మెడ సుధాకర్ ఆయన చేతుల మీదగా రిబ్బన్ కత్తిరించి మందిర ప్రవేశం చేశారు.ఈ సందర్భంగా ఇవాంజెలిస్ట్ సుధాకర్ తన అమూల్యమైన దైవ సందేశాన్ని అందించి, ఈ నూతన యేసుక్రీస్తు మందిరాన్ని దేవుడు ప్రేమించి ఆయన నామానికి మహిమయు ఘనతయు కలుగు లాగున విశ్వాసులను హెచ్చించి దైవ జనులు సిహెచ్ విజయ బాబు వారి కుటుంబాన్ని ఆ దేవాది దేవుడు ఆశీర్వదించాలని తన మనస్ఫూర్తిగా కోరుతున్నానని అన్నారు. తదనంతరం విశిష్ట అతిథులుగా పాల్గొన్న ఫిలదెలఫియా బైబిల్ ఇనిస్ట్యూట్ రెవరెండ్ ఎస్ఆర్ ప్రసాద్ రెడ్డి, ఆచంట నియోజకవర్గం క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రేవ: డాక్టర్ :నక్క వినోద్ శర్మ, ఫెయిత్ హెూమ్ చర్చ్ దైవజనులు వై రూబేను, విజయవాడ నుంచి విచ్చేసిన రెవ : ఆనంద్ యేసుక్రీస్తు నూతన మందిర ప్రతిష్ట కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేసి తమ అమూల్యమైన దైవ సందేశాన్ని అందించారు. తదనంతరం యేసుక్రీస్తు నూతన ప్రార్థన మందిరాన్ని నిర్మించిన పాస్టర్ విజయబాబు మాట్లాడుతూ ఈ నూతన దేవుని మందిరాన్ని నిర్మించడానికి ఏసుక్రీస్తు వారు నన్ను ప్రేమించి మందిరాన్ని నిర్మించడానికి తనకు అన్ని విధాలా సహాయం చేశారని అందుకు దేవాది దేవునికి తన కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నానని అన్నారు. నూతన దేవుని మందిరం నిర్మాణానికి నాకు అన్ని విధాల సహకరించి, మందిర నిర్మాణం కొరకు అనుక్షణం ప్రార్థనలు చేసిన సంఘవిశ్వాసులకు, బంధుమిత్రులకు తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. కాగా నూతన మందిర ప్రతిష్ట మహోత్సవం అనంతరం దైవజనులకు సంఘ విశ్వాసులకు ప్రేమ విందును అందించారు. ఈ నూతన మందిర



ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ గొట్టుముక్కల సోనియా రమేష్, టిడిపి నాయకులు చిర్రా బాలాజీ, దొంగ ప్రసాద్, పితాని సూర్యనారాయణ, దైవజనులు మాకా తులసీదాసు,తదితరులు పాల్గొన్నారు.

## బియ్యం లారీ వెనకనుంచి ఆగిన ఆటోను ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు ,ఒక చిన్నారి మృతి



**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ పట్టణంలో మంగళవారం సాయంత్రం బియ్యం లారీ వెనకనుంచి ఆగిన ఆటోను ఢీ కొనడంతో ఇద్దరు మహిళలు ,ఒక చిన్నారి మృతి చెందారు. తుగ్గలి మండలం ముక్కెళ్ల గ్రామానికి చెందిన సుమన్ భార్య భూమిక (36) ,కుమార్తె నిఖిత (3), పవన్ భార్య శిరీష(35) లు పండగ సరుకుల కోసం ముక్కెళ్ల నుండి పత్తికొండకు వెళ్లి అక్కడ బట్టలు, పండగ సరుకులు తీసుకుని ముక్కెళ్ల ఆటో స్టాండ్ లో ముక్కెళ్ల కు వెళ్లేందుకు వారు ఆటోలో కూర్చున్నారు. అయితే బియ్యం లారీ వెనకనుంచి ఆటో ను ఢీకొనడంతో ఆటో లో కూర్చున్న వారు మృతి చెందారు. దీంతో కుటుంబ సభ్యులు, బంధువులు శోకసముద్రంలో మునిగి పోయారు. అలాగే గ్రామంలో విషాదఛాయలు అమలుకున్నాయి.

## పత్తికొండ మెయిన్ రోడ్డు లో జరిగిన ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే

పత్తికొండ మెయిన్ రోడ్డు వెడల్పు నిర్లక్ష్యం వలన ఆగని రోడ్డు ప్రమాదాలు


పత్తికొండ లో ఆగని రోడ్డు ప్రమాదాలు

– పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ




**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ మెయిన్ రోడ్డు లో జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన సంఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది అని, ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు పత్తికొండ నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ తరుపున సంపూర్ణ సానుభూతి తెలియజేయడం జరిగింది. వారు మాట్లాడుతూ నేడు పత్తికొండ మెయిన్ రోడ్డు గుత్తి వైపు వెళ్లే దారిలో సాయి బాబా గుడి దగ్గర జరిగిన ప్రమాదం ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమే అని రోడ్డు వెడల్పు, మరమత్తులు మరవడం వలనే ప్రమాదాలు జరుగుతున్నాయి అని నేడు జరిగిన దుర్ఘటనకు ప్రభుత్వం సంపూర్ణ బాధ్యత వహించి ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు 50 యాభై లక్షలు పరిహారం వెంటనే ప్రకటించాలి అని కోరడం జరిగింది. ఇప్పటికైనా మొద్దు నిద్ర పోతున్న ప్రభుత్వం, గెలిచిన నాయకులు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభించి ప్రజల ప్రాణాలు కోల్పోకుండా బాధ్యత వహించాలి అని తెలియజేశారు.

## మరుట్ల 3 వ కాలని లో ఘనంగా దేవీ నవరాత్రులు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** కుడేరు మండలం మరుట్ల 3 వ కాలనీ గ్రామంలో శ్రీ ఈశ్వరమ్మ దేవి ఆలయంలో దేవి నవరాత్రులు సందర్భంగా 9 వ రోజు ఘనంగా నిర్వహించారు.మరుట్ల 3 వ కాలని లో భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఈశ్వరమ్మ ఆలయ కమిటీ సభ్యులు బీరే శ్రీనివాసులు, నాగరాజు,మారా నారాయణ స్వామి, మారా వెంకట నాయుడు గ్రామ ప్రజలు మారా సత్యనారాయణ,చిన్న పెన్నోబులేసు, సంఘమేష్,చిన్న కొండప్ప శ్రీనివాస్ నాయుడు, మారా కృష్ణమూర్తి పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మైలవరం నియోజవర్గ ఎమ్మెల్యే



**జి.కొండూరు:(సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):**ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు మంగళవారం కొండపల్లి మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ పులి అరుణకుమారి కుమార్తె రాజీవిని రసజ్ఞ, సిద్ధు వివాహ రిసెప్షన్ ఇబ్రహీంపట్నంలోని ఎం.వి.ఆర్ కళ్యాణమండపంలో జరగగా...ఈ వివాహ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే వసంత..కూటమి నేతలు నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## పాత పట్టిసీమ గ్రామంలో విజయదశమి సందర్భంగా భారీ అన్న సమారాధన



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ సెప్టెంబర్ 30** పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలో విజయదశమి ఉత్సవాలలో భాగంగా మంగళవారం అన్నసమారాధన కార్యక్రమం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలవరం మండలం పాత పట్టిసీమ దుర్గమ్మ ఆలయ కమిటీ పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. గ్రామస్తులతో పాటు, పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. తొలుత దుర్గమ్మ తల్లికి నైవేద్యం సమర్పించి అన్నసమారాధన నిర్వహించారు. విజయదశమి ఉత్సవాల సందర్భంగా సుమారు రెండు వేల మందికి భక్తులు పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అలాగే గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ర్యాలీ

**బాపట్ల సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా భీకర ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షుడు మేరుగ నాగార్జున, రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జ్ డా. ఈపూరి గణేష్ పాల్గొన్నారు అనంతరం జిల్లా పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు శాంతియుతంగా సాగిన ఈ ర్యాలీలో వందలాది మంది కార్యకర్తలు, నాయకులు పాల్గొని నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మేరుగ మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటు వైద్యం, సమాన విద్య హక్కును దూరం చేసే విధానమే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ. పేదలు, వెనుకబడిన వర్గాలు నష్టపోతారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దీనిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదు అని తెలిపారు. ఈపూరి గణేష్ మాట్లాడుతూ, పేదలకు వైద్యం చేరే మార్గాలను అడ్డుకోవడం ప్రభుత్వాల తప్పు చర్య అని పేర్కొన్నారు. జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షుడు వాసిమల్ల వాసు, రాష్ట్ర ఎస్సీ విభాగం సెక్రటరీ మండే విజయ్ కుమార్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజెర్ల నారాయణ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చిత్రాల ఒబేద్, నియోజకవర్గ ఎస్సీ విభాగం అధ్యక్షుడు బడుగు ప్రకాశ్, జిల్లా యువజన విభాగం




అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య తదితరులు ప్రసంగించారు.నాయకులు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలు ప్రభుత్వ రంగంలో ఉండాలి, పేదలకు అందుబాటు వైద్యాన్ని హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో ఆటలు ఆడే విధానాలను తక్షణం నిలిపివేయాలని కోరారు.ర్యాలీలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళనకు మద్దతు తెలిపారు.

# పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగు పడాలనికార్యకర్తల ప్రత్యేక పూజలు

**ప్రజాజ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత కొన్ని రోజుల నుండి వైరల్ ఫీవర్ తో అనారోగ్యంగా ఉన్నందున గుంతకల్ నియోజకవర్గం పామిడి మండలంలో ఉన్నటువంటి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం పురాతన దేవాలయం శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయము నందు వేకువ జామున నాలుగు గంటలకు స్వామివారికి అభిషేకాలు అర్చనలు చేయించారు అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా ఆరోగ్యంగా ఉండి ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం మరల ప్రజా జీవితంలోకి రావాలి ఎందుకంటే నిరంతరం ఆంధ్ర రాష్ట్ర ప్రజల కోసం పనిచేస్తున్నటువంటి నాయకుడు అనారోగ్యంగా ఉన్నందున ప్రజలు సమస్యలు గురి అవుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని ప్రజా జీవితంలోకి రావాలని శు క్రవారం రోజు ఉపముఖ్యమంత్రి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది . ఏది ఏమైనా భోగేశ్వర స్వామి అనుగ్రహంతో త్వరగా కోలుకొని మా నాయకుడు ఉప



ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజా జీవితంలోకి రావాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో భోగేశ్వర కమిటీ చైర్మన్ బాబు డైరెక్టర్ వడ్డే రాము జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శులు జగదీష్,షేక్షావలి, కత్రిమల సుబ్బు, లాయర్ సతీష్, కాజా,జమీర్,నాగరాజు, రవి,చింటూ,వడ్డే రవి,లక్ష్మణ్ ,సూర్య పసుపులేటి సురేష్, హమీద్. రోషన్, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మల్కాపురం సర్పంచ్ పై అనుచిత వాక్యాలు సబబు కాదు





: ఎంపీపీ కేశన్న

**ఏమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్ 30):** ప్రజా ప్రతినిధులను గౌరవించడం తెలుసుకోవాలని ఎమ్మిగనూరు మండలం మల్కాపురం సర్పంచ్ పై ఎమ్మెల్యే చేసిన అసభ్య పదజాలం తగదని వైసీపీ ఎంపీపీ కేశన్న అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన పాత్రికేయ సమావేశంలో వారు మాట్లాడుతూ సోమవారం ఎమ్మెల్యే మల్కాపురం గ్రామ పర్యటనలో ఆ గ్రామ సర్పంచ్ పై అసభ్య పదజాలంతో ప్రజా ప్రతినిధులు అయినటువంటి సర్పంచును ఆ గౌరవ పరుస్తూ మాట్లాడారని ఇది ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికి తగదని అన్నారు.ఆయన కూడా ఒక ప్రజా ప్రతినిధి కాబట్టి ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రతినిధులను గౌరవించాలన్నారు.గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అభివృద్ధి చేశారు.మీరు ఏమి అభివృద్ధి చేశారో చూపించి మమ్మల్ని అభివృద్ధి చేయలేదని విమర్శించవచ్చు అని అన్నారు.గత మా వైసిపి ప్రభుత్వ హాయంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో మా గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,సిసి రోడ్లుతో పాటు సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని అన్నారు.ఏ ప్రభుత్వంలో ఎవరు ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు తెలుస్తుందని అన్నారు.ఏ సభలో చూసిన కీర్తిశేషులు బివి మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారు తప్ప తప్ప మీరు ఎమ్మెల్యే అయిన తర్వాత ఏ అభివృద్ధి చేశారో చెప్పాలని అన్నారు.ఎన్నికలకు ముందు ఎన్నికల తర్వాత మీరు కడిమెట్ల గ్రామానికి పర్యటనకు వచ్చినప్పుడు ప్రతి ఇంటికి త్రాగునీరు కొళాయి అందించిన తర్వాతే మళ్లీ గ్రామానికి వస్తానని అన్నారు. కానీ గ్రామానికి ఇచ్చిన హామీని గాలికి వదిలేసివెళ్ళిపోయారని తెలిపారు.నియోజకవర్గంలో మీ టీడీపీ సర్పంచులు కూడా ఉన్నారు కాబట్టి సర్పంచ్ యొక్క కష్టాలు అక్కడకు వచ్చే నిధులు ఎలా ఉంటాయని మీ సర్పంచ్ లను అడిగి తెలుసుకోవాలని అన్నారు.ఇక ముందు ప్రజా ప్రతినిధులను గౌరవించడం తెలుసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు కోటెకల్లు లక్ష్మన్న,కడివెల్ల రంగస్వామి, మల్కాపురం దేవేంద్ర గౌడ్,దేవిబెట్ట వెంకట్రాంరెడ్డి,కలుగొట్ల అబ్రహం,పెసలదిన్నె దేవమ్మ,గుడికల్ భాస్కర్,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ ఏఎస్ఐ శివరామి రెడ్డికి ఘనసన్మానం

**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబరు 30** వెల్దుర్తి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఈఎస్ఐ శివరామిరెడ్డి పదవి విరమణ సందర్భంగా వెల్దుర్తి లిమ్రాజ్ ఫంక్షన్ హాల్ లో కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమం ఎస్సై అశోక్ సిబ్బంది ఏఎస్ఐ కి ఘనంగా సన్మానించారు, ఫంక్షన్ హాల్ లో ఎస్ఐకి భారీ సంఖ్యలో గ్రామ నాయకులు ప్రజలు పాల్గొని సన్మానించారు శాలువాపూలమాలవేసి ఘనంగా సన్మానించారు. సిఐ.ఎస్ఐ మాట్లాడుతూ పదవి రమణ అందరికీ వర్తిస్తుందని శివరామిరెడ్డి నీతి నిజాయితీగా తీర్ఘకాలికంగా 35 సంవత్సరాలు దీర్ఘకాలిక సేవలు అందించిన అధికారులు తోటి ఉద్యోగులు మనలను పొందిన వ్యక్తి అన్నారుచాలా కాలం నుంచి అంచలంచెలుగా ఎదిగి ఏ ఎస్ ఐ గా పదవి విరమణ చెందాడు, వచ్చిన వారంతా శాలువా కప్పి పూలమాలవేసి సత్కరించారు. తోటి ఉద్యోగులు సత్కరించారు ఈ కార్యక్రమంలో కర్నూల్ 4 టౌన్ ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి ఏ ఎస్ ఐ భార్య పద్మావతి సిబ్బంది మొదలు వారు పాల్గొన్నారు




## బాపట్ల జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ ప్రారంభం



**బాపట్ల సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ బుధవారం ఉదయం నుండి ప్రారంభం కానున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 2,27,105 మంది లబ్ధిదారులకు రూ.97.73 కోట్ల పెన్షన్లు ఇంటి వద్దకే అందజేయనున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ, లబ్ధిదారులు ఎలాంటి ఆందోళన చెందనవసరం లేదు, అధికారులు ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లు అందిస్తారు అని అన్నారు.బుధవారం పెన్షన్ పొందలేని వారు గురువారం తప్పక పొందాలని సూచించారు. పెన్షన్ల పంపిణీ శాతం వందకు వందగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని ఆయన స్పష్టం చేశారు.

## ఘనంగా టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు 55 వ జన్మదిన వేడుకలు....!



**వరికుంటపాడు సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి న్యూస్** వరికుంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు 55వ జన్మదిన వేడుకలు పాములూరులోని ఆయన నివాసంలో తెలుగుదేశం పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కన్వీనర్ మధుసూదన్ రావు ను జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి,మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, సొసైటీ డైరెక్టర్ మానం కొండలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, మాజీ గండిపాలెం డ్యాం చైర్మన్ సుంకర సత్యం, మాజీ ఏఎంసీ డైరెక్టర్ లోకసాని రవికుమార్, తెల్లగొర్ల వెంకటయ్య, తాతపూడి లాబాన్, నందిపాటి ఆరోన్,పత్తి జానీ బాయ్, మాలెం హజరత్ రెడ్డి, ఆరికొండ వెంకటరత్నం, వేమసాని తిరుపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు శాలువాలు, పూలమాలతోను, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటంతో ఘనంగా సన్మానించారు.

## ఎస్పీ అజిత ని కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి...!



**నెల్లూరు బ్యూరో సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి)** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు జిల్లా ఎస్పీ అజిత వెజెండ్ల గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా జిల్లాకు ఎస్పీ గా వచ్చిన అజిత గారిని మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో కలిసిన ఎంపీ.. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై మాట్లాడారు.

## కలెక్టర్ హిమాన్షు శుక్లా ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి..!



**నెల్లూరు బ్యూరో సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి)** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు.. జిల్లాకు కొత్తగా వచ్చిన కలెక్టర్ హిమాన్షు శుక్లా ని మర్యాద పూర్వకంగా కలిశారు. నగరంలోని కలెక్టరేట్ కు వచ్చిన ఎంపీ.. కలెక్టర్ కు పుష్పగుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి.. కలెక్టర్ తో భేటీ అయ్యి జిల్లా అభివృద్ధిపై చర్చించారు. జిల్లా సమస్యలను, చేపట్టాల్సిన అంశాలు, పెండింగ్ విషయాలపై మాట్లాడారు. కలెక్టర్ ను కలిసిన వారిలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కేతంరెడ్డి వినోద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## రెడ్ క్రాస్ కు భూరి విరాళం ప్రకటించిన పచ్చిపులుసు వెంకన్న



**కావలి, సెప్టెంబర్30,(ప్రజా జ్యోతి)** ప్రముఖ వ్యాపారవేత్త,సీనియర్ రొటేరియన్ పచ్చి పులుసు వెంకటేశ్వరరావు రెడ్ క్రాస్ నూతన భవన సముదాయ నిర్మాణం కొరకు మూడు లక్షల విరాళం ప్రకటించారు. మంగళవారం అయన రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ ను సందర్శించి తలసేమియా బాధిత చిన్నారులకు మందులు,పౌష్టిక ఆహారం అందజేశారు.ఈ సందర్భంగా చిన్నారుల మందుల కోసం పదివేల రూపాయలు అందజేశారు. అనంతరం రెడ్ క్రాస్ రక్తకేంద్రం పై మొదటి అంతస్తు నిర్మాణ పనుల నిమిత్తం 3లక్షల రూపాయలు విరాళం ప్రకటించారు.రెడ్ క్రాస్ సభ్యులు వెంకన్నను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కె.హరినారప రెడ్డి,ఆరికట్ల మధుసూదనరావు,డాక్టర్ పాములూరు శ్రీధర్,కల్లయ్య, కనమర్లపూడి భార్గవ,బియస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్దులును సంరక్షిద్దం,గౌరవిద్దాం

**లోక్ సత్తా నేత మాలకొండ రెడ్డి...**



**కావలి సెప్టెంబర్30 (ప్రజా జ్యోతి న్యూస్)** సమాజంలో వాయో వృద్దుల సంరక్షణ,పోషణ సామాజక భాద్యత అని లోక్ సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర కమిటి సభ్యులు యం.మాల కొండ రెడ్డి కోరారు. అక్టోబర్ 1వ తేదీ అంతర్జాతీయ వృద్దుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయో వృద్దులును గౌరవించి వారి అనుభవాలను,విజ్ఞానాన్ని సమాజానికి అందించాల్సిన భాద్యత మన పై ఉంది అని అన్నారు.వృద్దుల పోషణ,సంరక్షణ కొరకు 2007లో కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొనిరావడం జరిగినది అని అన్నారు.వృద్దులును నిర్లక్ష్యం చేసి నిరాదరణకు గురి చేస్తే వారికి మూడు నెలలు జైలు లేదా ఐదు వేలు రూపాయలు జరిమానా విదిస్తారని తెలిపారు. నిరాదరణకు గురైన వృద్దులు లోక్ అదాలత్ ద్వారా ఉచ్చిత న్యాయ సహాయము,న్యాయ సలహాలు పొంది రక్షణ పొందాలని కోరారు. బిడ్డలు తల్లిదండ్రులును వృద్దులును గౌరవించి ఆదరించాలని కోరారు.కుటుంబ వ్యవస్థను కాపాడుకొని వృద్ధులకు తల్లిదండ్రులకు వృద్ధాప్యంలో రక్షణగా ఉండాల్సిన సమాజాన్ని నిర్మించుకోవడానికి పౌరులు పౌర సమాజం నిరంతరం కృషి చేయాలని కోరినారు.

# వైసిపి నేతల దాడిలో గాయపడ్డ బాధితులను పరామర్శించిన టిడిపి నాయకులు..

**బుచ్చిరెడ్డిపాలెం సెప్టెంబర్ 30 ( ప్రజా జ్యోతి న్యూస్) –** అధికారం పోయిన వైసిపి నాయకుల అరాచకాలు ఆగడం లేదు.... – ఆధిపత్యం కోసం అమాయకులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వైసీపీ నాయకుల దుశ్చర్యలను ఖండిస్తున్నాం...! – పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రజలను ఆదుకుంటున్నారు...! – బుచ్చిరెడ్డిపాలెం మండల టిడిపి నాయకులు మినగల్లు గ్రామంలో వైసిపి నాయకుడు ఓచర్ల రామ్ గోపాల్ అతని అనుచరుల దౌర్జన్యాలు ఇక సాగవన్నారు బుచ్చిరెడ్డిపాలెం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ గారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి ఆదేశాలతో బుచ్చిరెడ్డిపాలెం మండలం మినగల్లు గ్రామంలో వైసీపీ గుండాల దాడిలో గాయపడ్డ పట్టా శ్రీకాంత్, మస్తాన్, సుధీర్ మరియు త్రిలోక్ సాయి కుటుంబాలను టిడిపి మండల నాయకులు పరామర్శించారు. ఆధిపత్యం కోసం మినగలు గ్రామంలో వైసిపి నేతల చేస్తున్న అరాచకాలను ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి బాధితులకు అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బెజవాడ జగదీష్ గారు మాట్లాడుతూ గత ఐదేళ్లలో అక్రమాలు అరాచకాలు తప్ప అభివృద్ధి లేదన్నారు. 16 నెలల టిడిపి పాలనలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు కోవూరు నియోజకవర్గంలోని గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు ఇలాంటి మౌలిక సదుపాయాలతో సమకూరుస్తున్నారన్నారు. టిడిపి పాలనలో పార్టీలకు అతీతంగా అనారోగ్య పీడితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న విషయాన్ని బెజవాడ జగదీష్ గారు గుర్తు చేశారు. సామాన్యులకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ కోవూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు సరికొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారన్నారు. ఆధిపత్యం కోసం గ్రామాలలో వైసీపీ నేతలు సాగిస్తున్న అరాచకాలు మానుకోవాలని ఆయన ఆయన హితవు పలికారు. వాట్సాప్ స్టేటస్ లలో వైసిపికి సంబంధించిన ఫోటోలు పెట్టుకోలేదని విద్యార్థులను సైతం వేధిస్తున్న వైసిపి నాయకుల తమ చర్యలు మానుకోవాలని కోరారు. అమాయకులపై దౌర్జన్యాలకు



పాల్పడుతున్న వైసిపి నాయకుల పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని బెజవాడ జగదీష్ గారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, కెవి శేషయ్య, టిడిపి మాజీ మండల అధ్యక్షులు బత్తల హరికృష్ణ మరియు ఎస్సీ సెల్ అధ్యక్షులు పీతల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంకేం ఇందిరా ప్రియదర్శిని కి సత్కారం





**జి.కొండూరు:(సెప్టెంబర్ 30,ప్రజా జ్యోతి రిపోర్టర్ బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గ పరిధిలోని జి.కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గం రైతు ప్రధాన కార్యదర్శి సురేష్, సతీమణి అంకేం ఇందిరా ప్రియదర్శిని..... ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ కార్పొరేషన్ కమీటి లలో భాగంగా మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆశీస్సులతో ఇరిగేషన్ డెవెలప్మెంటల్ కార్పొరేషన్ కి సంబంధించి డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా.... మంగళవారం జి.కొండూరు మండల కేంద్రంలో ఎస్సి ఏరియా అంబేద్కర్ బొమ్మ వద్ద వేల్పుల నాగరతమ్మ సమక్షంలో..... స్థానిక టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ చంద నాగయ్య, మైలవరం బీసీ సెల్ అధ్యక్షులు పటాపంచుల నరసింహారావు, కందుల విశ్వ కుమార్, బురుసు శివ, పజ్జురువెంకటేశ్వరావు (బుల్లి), మండది కోటేశ్వరరావు, పల్లా బాబు మరియు కూటమి నాయకులు అంకెం సురేష్, ఇందిరా ప్రియదర్శినిని శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి, బాణా సంచా కాల్చి, లడ్డు బూంది పంచి అభినందించారు.

# సీఎం సహాయనిధి బాధితులకు వరం.

**కోటి 1లక్ష75 వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్..బీ**

**నియోజకవర్గ ప్రజల తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే కాకర్లసురేష్..!**

**వింజమూరు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** సీఎం సహాయనిది అనారోగ్య బాధితులకు వరం లాంటిదని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నాయకులు బాధితుల సమక్షంలో ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 122 బాధితుల గాను కోటి 1లక్ష75 వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ నాయకుల ద్వారా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సీఎం సహాయనిది చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సుమారు నాలుగు కోట్ల రూపాయల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా వైద్యం అందని బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా ఆదుకోవడం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారికి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వరికుంట పాడు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పుట్టినరోజు సందర్భంగా వేదికపై కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజక వర్గం బిజెపి ఇన్చార్జ్ కదిరి రంగారావు, నియోజకవర్గ జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు, మండల కన్వీనర్లు గూడ నరసారెడ్డి, సిహెచ్ బయన్న, బిజ్జం వెంకటకృష్ణారెడ్డి, మధు మోహన్ రెడ్డి,పోలినేని చంద్రబాబు నాయుడు, కప్ప ప్రభాకర్, పేలపూడి వెంకటరత్నం, పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, సీనియర్ నాయకులు, ఉండేలా గురువారెడ్డి, చింతల శ్రీనివాసులు, గణపం సుదర్శన్ రెడ్డి,చీమల తాతయ్య,




మంచాల శ్రీనివాసులు నాయుడు, వనిపెంట సుబ్బారెడ్డి, బొల్లినేని రామారావు ,అంకినపల్లి ఓబుల్ రెడ్డి, కోడూరు నాగిరెడ్డి,ఉపాధ్యక్షులు ఆనంగి రమణయ్య, చీకుర్తి రవీంద్రబాబు, పాములపాటి మాల్యాద్రి, పీవీ నాయుడు, గాలి రామ్మోహన్ నాయుడు, ఏగినేని శ్రీనివాసులు నాయుడు, నల్లి పోగు నరసింహులు, బొజ్జ నరసింహులు, మట్ల నాగయ్య, నల్లి పోగు రాజా, దాసరి అశోక్, పోలినేని రమేష్, సంధి రెడ్డి నాగేశ్వరరావు, యారవ కిష్టయ్య, గువ్వల కృష్ణారెడ్డి, దాట్ల కృష్ణారెడ్డి, దాట్ల రమణారెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, చింతా సుబ్బారెడ్డి , , రామలక్ష్మణలు, తదితరులు ఉన్నారు.

# కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించి సాంప్రదాయ క్షవర వృత్తిదారులకు భద్రత కల్పించాలి

క్షవర వృత్తిదారుల సంఘం సదస్సులో ప్రజా సంఘాల, కుల సంఘాల,రాజకీయ నాయకులు డిమాండ్

**గుంతకల్లు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో కార్పొరేట్ సెలూన్ షాపులను తొలగించి సాంప్రదాయ క్షవర వృత్తిదారులకు భద్రత కల్పించాలని క్షవర వృత్తిదారుల సంఘం సదస్సులో ప్రజా సంఘాల, కుల సంఘాల,రాజకీయ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్లో గల అంబేద్కర్ ఫంక్షన్ హాల్ నందు క్షవరవృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షుడు బెలగంటి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కార్పొరేట్ సీలింగ్ షాపును తొలగించి దారులకు భద్రత కల్పించాలని సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు చేతివృత్తి సంఘాల నాయకులు,దళిత,ప్రజా సంఘాల నాయకులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ కార్యదర్శి ఎం. భాస్కరయ్య మరియు కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ. నల్లప్ప,సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు బి.సురేష్, బీఎస్పీ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాసరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్ మాదిగ,సంచార జాతుల రాష్ట్ర కార్యదర్శి వై.శ్రీనివాసు లు,కాటి కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగ్గిల రమేష్, దళిత ఐక్యవేదిక నాయకులు ఏళ్లిపాయల. ఆనంద్, మాట్లాడుతూ క్షవర వృత్తిదారులు చేస్తున్న ఉద్యమం చాలా న్యాయ మైనది ప్రభుత్వాలు ఎన్ని మారిన వృత్తిదారుల బ్రతకలు మారడం లేదు వృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలు ఇచ్చి ఆదుకోవాల్సింది పోయి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారు.పట్టణంలో కార్పొరేట్ సెలూన్ వల్ల సాంప్రదాయ క్షవర వృత్తిదారు లు వీధిన పడుతున్న పరిస్థితి ఉంది పట్టణంలో ఎటువంటి పరిశ్రమలు ఉపాధి లేదు ఇక్క డ ఉన్న వారికే పని దొరకక ఇతర ప్రాంతాలకు వలస వెళు తున్న పరిస్థితి ఉంది.ఇటు వంటి పరిస్థితుల్లో వృత్తుల్లోకి కార్పొరేట్ శక్తులు రావడానికి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది,అడ్డుకోవాల్సిన అవసరం ఉంది.ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు కార్పొరేట్ మంగళ షాపులను తొలగించి సాంప్రదాయ మంగళ వృత్తిని రక్షించాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం జిల్లా నాయకు లు దేవేంద్రప్ప,వాల్మీకి సంఘం పట్టణ అధ్యక్షుడు ఎల్లప్ప, డివైఎఫ్ఐ నాయకులు సురేంద్ర, గిరిజన సంఘం



నాయకులు రాము నాయక్, ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ సమితి నాయకులు జన్నే మస్తాన్, విశ్వ కర్మ సంఘం పట్టణ అధ్యక్షులు సంపత్,వై ఎస్సార్ సి పి పట్టణ యువజన సంఘం నాయకులు భాషిద్ మొదలగువారు పాల్గొని ఉద్యమానికి అండగా ఉందా మని తెలిపారు.ఈ కార్యక్రమంలో క్షవరవృత్తి దారుల సంఘం నాయకులు మంగలి.బ్రహ్మయ్య,మంగలి బాల,మంగలి.శివకుమార్, మంగలి.లీలా కుమార్, మంగలి.అంజి,మంగలి. బాలకృష్ణ, మంగలి.అజయ్, మంగలి.వీరాంజనేయులు మరియు మంగళ కుల పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయడం జరిగింది.

## ఘనంగా టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు 55 వ జన్మదిన వేడుకలు..



**వరికుంటపాడు సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** వరికుంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు 55వ జన్మదిన వేడుకలు వరికుంటపాడు బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ మండల నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ కన్వీనర్ ఓబులాపురం కొండలరావు ఓబులాపురం దేవానంద్ రెడ్డి ఓబులాపురం బ్రదర్స్ మండల కన్వీనర్ ను కలసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి చాలువ కప్పి ఆయనను సన్మానించారు జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల కన్వీనర్ మధుసూదన్ రావు ను జడ్పిటిసి రావిళ్ల నాగేంద్ర, సొసైటీ అధ్యక్షులు గుర్రం గోపి,మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, సొసైటీ డైరెక్టర్ మానం కొండలరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, మాజీ గండిపాలెం డ్యాం చైర్మన్ సుంకర సత్యం, మాజీ ఏఎంసీ డైరెక్టర్ లోకసాని రవికుమార్, తెల్లగొర్ల వెంకటయ్య, తాతపూడి లాబాన్, నందిపాటి ఆరోన్,పత్తి జానీ బాయ్, మాలెం హజరత్ రెడ్డి, ఆరికొండ వెంకటరత్నం, వేమసాని తిరుపాల్, టిడిపి నాయకులు కార్యకర్తలు శాలువాలు, పూలమాలతోను, శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్రపటంతో ఘనంగా సన్మానించారు.

## టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రావు పట్ల అభిమానం చాటుకున్న వరికుంటపాడు ప్రజలు..





**వరికుంటపాడు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి న్యూస్)** వరికుంటపాడు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు 55వ జన్మదిన వేడుకలు సందర్భంగా మండల కేంద్రమైన వరికుంటపాడు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మధుసూదన్ రావు జన్మదిన కేకును కట్ చేసి అభిమానులకు నాయకులకు కార్యకర్తలకు కేకును తినిపించారు. కార్యకర్తలు మధుసూదన్ రావు ను భుజాలపై ఎత్తుకొని వారి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి రావిళ్ళ నాగేంద్ర, క్లస్టర్ ఇంచార్జ్ పోక మహేష్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండల వైస్ ఎంపీపీ దేవనబోయిన మధు, గ్రామ పార్టీ అధ్యక్షులు పొద మాధవరావు, సీనియర్ నాయకులు ఆంద్రా నాగిరెడ్డి, ఆంద్రా బాల గురువారెడ్డి, ఆవుల రమణయ్య, లింగం మాలకొండయ్య, చంచల బొజ్జయ్య, మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పుట్టినరోజు వేడుకలు తెలిపి శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## వృత్తి విద్యతో బంగారు భవిష్యత్తు..!



**ఆత్మకూరు, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** వృత్తి విద్యా కోర్సుల వల్లే భవిష్యత్తుకు బంగారుబాటలు వేసుకోవచ్చునని ఒకేషనల్ కోర్సుల కో ఆర్డినేటర్ మల్లికార్జున పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు దసరా సెలవల సందర్భంగా సమగ్ర శిక్ష స్కిల్ డెవలప్ మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇంటర్న్షిప్ నిర్వహించారు. పది రోజుల పాటు జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని నెల్లూరుజిల్లా ఒకేషనల్ కో ఆర్డినేటర్ మల్లికార్జున సందర్శించారు. విద్యార్థులు నేర్చుకున్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట వృత్తి విద్యా ట్రైనర్ గొల్లపాటి ఎజ్రా, నాగం వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధినిగా దుర్గాదేవి..



**ఆత్మకూరు, సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** ఆత్మకూరు తిరునాళ్లతిప్ప కాశీనాయన ఆశ్రమంలో దసరా నవరాత్రుల సందర్భంగా 9 రోజు మహిషాసురమర్ధిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు సమీప గ్రామాల నుంచి భక్తులు అధిక సంక్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. భద్రకాళీ సమేత వీర భోగ వసంతరాయుల ఊరేగింపు వైభవంగా సాగింది. దుర్గాదేవి అలంకారంలో వాసవీ కన్యకా పరమేశ్వరి – ఆత్మకూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా అమ్మవారు మంగళవారం దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. దుర్గాదేవి అలంకారంలో జ్వాలాముఖి అమ్మవారు –ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని జ్వాలాముఖి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా జ్వాలాముఖి అమ్మవారు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉభయకర్తలుగా నలిశెట్టి వెంకటసుబ్బారావు–లక్ష్మిప్రసన్న, నిఖిల శెట్టిపల్లి వాసుతేజ, హర్షితలు వ్యవహరించారు.

# వైసిపి ఆరోపణలను తిప్పి కొట్టండి..

**జీఎస్టి తగ్గింపుతో అన్ని రంగాలు అభివృద్ధి..!**
**18% నుండి 5 శాతం జీఎస్టీ తగ్గింపు లబ్ధిదారులకు ఎంతో ఆదా..!**
**భారీగా తగ్గనున్న వాహనాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రికల్ మరియు నిత్యవసర వస్తువులు..!**
**సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దే..!**
**సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..!**







**వింజమూరు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** వైసిపి అసత్యపు ఆరోపణలను గ్రామస్థాయి నుండి మండలం మరియు నియోజకవర్గ స్థాయి నాయకులు తిప్పి కొట్టాలని ఉదయగిరి శాసనసభ్యులు శ్రీ కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం వింజమూరు లోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయంలో సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీ కాకర్ల సురేష్ గారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని 122 మంది బాధితులకు సుమారు ఒక్క కోటి ఒక్క లక్ష 75 వేల రూపాయల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం స్వాగతిస్తూ ప్రజలపై ఎలాంటి భారం పడకుండా నేరుగా ప్రజలకే లబ్ధి చేకూరే విధంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. డబల్ ఇంజన్ ప్రభుత్వంలో నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపుతో వాహనాలు, వ్యవసాయ పరికరాలు, ఎలక్ట్రికల్ వస్తువులు, నిత్యవసర ధరలు, సుమారు 13% తగ్గినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రానికి నష్టం చేకూరుతున్నప్పటికీ, ప్రజలకు మేలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. రోజుకి సుమారు 8 కోట్ల రూపాయలు దీని ద్వారా ప్రభుత్వానికి నష్టమన్నారు. అయినప్పటికీ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంచి నిర్ణయం తీసుకున్నారన్నారు. దీనిని కూటమి నేతలందరూ ప్రజల్లోనికి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనుభవం ఉన్న ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశారని ఆ ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి దక్కిందన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు ఆరు లక్షల ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో ఎంతో మేలు చేకూరుతుందన్నారు. తల్లికి వందనం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాలకు నేరుగా 13,000 జమ చేయడం జరిగిందన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను 3000 నుండి 4000, వికలాంగులకు 6000, డయాలసిస్ పేషెంట్లకు 15,000 రూపాయలు పెంచి ప్రతి నెల ఒకటో తేదీ అందజేయడం జరుగుతుందన్నారు. భూ టైటిల్ యాక్టును రద్దుచేసి రైతులకు ఎంతో మేలు చేశారన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాదికిమూడు సిలిండర్లు అందజేస్తున్నామని తెలిపారు. అన్నదాత సుఖీభవ ధార రైతన్నల ఖాతాలకు సంవత్సరానికి 20,000 అందజేయడం జరుగుతుందన్నారు. అందులో మొదటి విడత 7,000 రూపాయలు అందించడం జరిగిందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, అమరావతి మరియు పోలవరం నిర్మాణాలను పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు శ్రమిస్తున్నారని తెలిపారు. ఆ బాటలో మనమందరం కూడా పయనించాలని ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోనికి తీసుకువెళ్లాలన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వైద్యుల సమస్యలను పరిష్కరించాలి

**- ఇన్ సర్వీస్ పీజీ కోటా పునరుద్ధరణ చేయాలి**
**- టైం బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలి**
**- సంచార చికిత్స కింద నెలకు రూ.5 వేలు అందజేయాలి**
**- గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తున్న తమకు తీవ్ర అన్యాయం జరుగుతుంది**
**- పలు సమస్యలపై పరిష్కారం కోరుతూ ఎమ్మెల్యే రవికుమార్ కు వినతి పత్రం అందించిన మెడికల్ ఆఫీసరు**



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ ఆమదాలవలస మండల మెడికల్ ఆఫీసర్లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలకు పరిష్కారం కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాడివలస మెడికల్ ఆఫీసర్ కె నవీన్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందజేస్తున్న తమకు అన్యాయం జరుగుతుందన్నారు. పీజీ సీట్లలో పి.హెచ్.సి వైద్యులుగా ఉన్న తమకు గతంలో 30 శాతం సీట్లు కేటాయించేవారని ,కానీ ఆ కోటాను ప్రభుత్వం 15 శాతానికి కుదించిందన్నారు.పి. హెచ్.సి వైద్యులుగా చేరిన తమకు ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో ఉద్యోగ విరమణ వరకు ఇదేవిధంగా ఉండిపోతున్నామని ,టైం బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలని కోరారు. వీటితో పాటు సంచార చికిత్స కార్యక్రమం కింద వైద్యులకు నెలకు రూ. 5000 అలవెన్స్ అందజేయాలని తెలిపారు. వైద్య అధికారులు ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యల పట్ల దృష్టి సారించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే కూన రవికుమార్ సానుకూలంగా స్పందించి వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కింతలి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి శివ శంకర్ ,సరుబుజ్జిలి , గుత్తావిల్లీ తో పాటు మండలానికి చెందిన మెడికల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.


# బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరుపు కోవాలి

**కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**





**(ప్రజాజ్యోతి న్యూస్) కర్నూలు సెప్టెంబర్30** దేవరగట్టు పరిసర గ్రామాల్లో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. అక్రమ మద్యం , నాటుసారా కట్టడికి గట్టి చర్యలు చేపట్టాం. కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నాం. 5 చెక్ పోస్టులు 10 పికెట్లు ఏర్పాటు చేశాం . ఘర్షణలకు పాల్పడే వారిని , అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మంది పై బైండోవర్ లు నమోదు చేశాం. 100 నైట్ విజన్ సిసి కెమెరాలు 700 ఎల్ఈడి లైట్లు,10 డ్రోన్ కెమెరాలు వీడియో కెమెరాలు,కంట్రోల్ రూమ్ సిసి కెమెరాల నిఘాలో బన్ని ఉత్సవం. బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత. బన్ని ఉత్సవాన్ని తిలకించడానికి వచ్చే చిన్న పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. సంప్ర దాయాన్ని గౌరవిస్తాం .పోలీసు నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠినచర్యలు. దసరా పండుగను పురస్కరించుకొని అక్టోబర్ 2 (గురువారం) వ తేది రాత్రి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా జరిగే దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవం ప్రశాంతంగా నిర్వహించుకోవాలని జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టిందని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మంగళవారం తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బన్ని ఉత్సవానికి 800 మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేశామన్నారు. దఇందులో 7 మంది డిఎస్పీలు,50 మంది సిఐ లు / ఆర్ ఐ లు,59 మంది ఎస్సై లు / ఆర్ ఎస్సైలు , 95 మంది ఎఎస్సై / ఎఆర్ ఎస్సైలు మరియు హెడ్ కానిస్టేబుళ్ళు / ఎఆర్ హెడ్ కానిస్టేబుల్స్ ,200 మంది సివిల్ , ఎఆర్ కానిస్టేబుళ్ళు ,18 మంది స్పెషల్ పార్టీ పోలీసులు 90 మంది హెూంగార్డులు బన్ని ఉత్సవం బందోబస్తు విధులలో పాల్గొంటారని తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై జిల్లా పోలీసు యంత్రాంగం గట్టి నిఘా ఏర్పాటు చేసిందన్నారు.బన్ని ఉత్సవంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి,అల్లర్లు, నిప్పులు విసరడం వంటివి చేస్తే అలాంటి వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బన్ని ఉత్సవం అనేది సంప్రదాయం, కర్రల సమరం కాదు, కర్రల సమరం అనేదే లేదు. అది అపోహ మాత్రమేనన్నారు. కర్రల సమరం కర్రల సమరానికి సమాయత్తం అనే పదాలు మీడియాలో వాడకూడదని వారికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు .కొందరు సృష్టించినదే జైత్రయాత్రలో ఊరేగింపుగా వెళ్ళడానికి దేవుని ముందు నాట్యం చేసే దానికి కర్రలతో వెళతారన్నారు. కొందరు వ్యక్తులు మనస్పర్ధలతో ఈవిధంగా కర్రలతో దాడులకు పాల్పడడం చేస్తున్నా రన్నారు. అటువంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటా మన్నారు. నెరణికి తాండ, కోత్తపేట గ్రామస్తులు ఊరేగింపుగా వెళ్లేటప్పుడు మా గ్రామానికి విగ్రహాన్ని తీసుకెళ్తే వర్షాలు పడి పంటలు బాగా పండుతాయనే నమ్మకంతో ఈవిధంగా చేస్తారన్నారు. బన్ని ఉత్సవంలో మద్యం సేవించి రింగులు గల కర్రలతో ఉత్సవంలో పాల్గొనడం వల్ల తలలకు గాయాలు కావడం వంటి దుష్పరిమాణాలపై దేవరగట్టు చుట్టు ప్రక్కల నెరణికి,కొత్తపేట, అరికెర, ఎల్లార్తి,గ్రామాలలో పోలీసు మరియు రెవిన్యూ శాఖల సమన్వయంతో ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు .దేవరగట్టు పరిసర గ్రామాల్లో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ లు నిర్వహిస్తున్నాము. ముందు జాగ్రత్తల చర్యల్లో భాగంగా ఇంతకు మునుపు ఘర్షణల్లో పాల్పడ్డ వారిని మరియు అక్రమ మద్యం రవాణా చేసే వారిని గుర్తించి 198 మందిని బైండోవర్ చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు. దేవరగట్టు చేరుకునే పరిసర గ్రామాల్లోనూ,ప్రధాన రహదారుల్లోనే కాక చిన్న చిన్న దారుల్లోనూ బందోబస్తు, చెక్ పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిస్తున్నాము. ఉత్సవంలోఎలాంటి రక్త గాయాలు కాకుండా పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామన్నారు. బన్ని ఉత్సవంలో ఫైర్ సిబ్బంది, వైద్యసిబ్బంది, అంబులెన్స్ సర్వీసులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నాం బన్ని ఉత్సవం ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, భక్తుల్లో మార్పు రావాలని, ఈ కర్రల సమరానికి స్వస్తి పలకాలని దేవరగట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు.

## టీడీపీ కార్యకర్తని పరామర్శించిన గుమ్మనూరు ఈశ్వర్.



**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి..** పామిడి మండలోని కండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ఉప్పర వన్నూరప్ప కుమారుడు ఉప్పర చిన్న ఆంజనేయులు గత వారం కిందట పెన్నప్ప గుడి వద్ద ప్రమాదవ షాత్తు ద్విచక్ర వాహనం నడుపుతూ జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనంతపురం సన్ రైజ్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ మంగళవారం సన్ రైజ్ హాస్పిటల్ కి వెళ్లి చిన్నఆంజనేయులును పరామర్శించి, ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ మీకు అండగా గుమ్మనూరు కుటుంబం, మరియు టీడీపీ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కన్వినర్ సురేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు నాయక్, మాజీ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, కండ్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు సత్యనారాయణ రెడ్డి, తిరుపాలు, మండ్ల రాజు రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న చంద్ర ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి



**ఏమ్మిగనూరు ప్రజా జ్యోతి (సెప్టెంబర్30):** ఎమ్మిగనూరు టీ స్టాల్ చంద్ర అనారోగ్యంతో హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కె. చెన్నకేశవ రెడ్డి మరియు నియోజకవర్గ వైసీపీ యువ నాయకులు ఎర్రకోట పవన్ కళ్యాణ్ రెడ్డి లు పరామర్శించి,డాక్టర్లను వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్ర ఆరోగ్యంగా సొంత గ్రామానికి చేరుకోవాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లొ కందనాతి వేణుగోపాల్ రెడ్డి, కడిమెట్ల నాగభూషణ్ రెడ్డి, గోనెగండ్ల మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తిరుమల రెడ్డి, కడిమెట్ల తిమ్మప్ప ఆచారి, సిరాలదొడ్డి బడేసావు,మాణిక్య రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 20 వ వార్షికోత్సవం కనకదుర్గమ్మ నవరాత్రులు

**కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి)** లక్కిరెడ్డిపల్లి మండలం లోని దీన్నేపాడు గ్రామంలో పర్వత రెడ్డి పల్లిలో 20 వ వార్షికోత్సవంలో నవరాత్రుల సందర్భంగా దసరా మహెూత్సవాలు మంగళవారం దుర్గాష్టమి అమ్మవారు మహాగౌరీ అవతారంలో, వారాహి దేవి అవతారంలో , భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా దుర్గేశ్వరి అమ్మకి ఆలయ పూజరులు ప్రత్యేక పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో , పర్వత రెడ్డి పల్లె భక్తుల ఆధ్వర్యంలో , భక్తిశ్రద్ధలతో వర్షాలు ,ప్రజలు, సంతోషకరంగా, ఆరోగ్యంగా, ఉండాలని అమ్మవారిని ప్రతి ఏటా భక్తి శ్రద్ధలతో కొలుస్తూ , అమ్మ ఆశీస్సులు ఉంటే అన్ని మంచే జరుగుతాయని నమ్మకంతో విజయవాడ కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ బాగుండాలని కోరుకుంటూ పర్వత రెడ్డి పల్లె ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గమ్మ కమిటీ సభ్యులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంట నమోదుకు అక్టోబర్ 15 వరకు అవకాశం ఉంది...

**ఏడీఏ చెన్నారెడ్డి..!**



**ఉదయగిరి సెప్టెంబర్ 30(ప్రజా జ్యోతి న్యూస్)** ఉదయగిరి వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో పంటలు సాగు చేసుకునే రైతులు ఈ పంట నమోదు చేసుకునేందుకు అక్టోబర్ 15వ తేదీ వరకు అవకాశం ఉందని ఇంచార్జ్ ఏడిఏ.పి. చెన్నారెడ్డి మంగళవారం తెలిపారు. సబ్ డివిజన్లో2387 ఎకరాల్లో పంటలు సాగు చేసి ఉన్నారని అన్నారు. సాగు చేసిన రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులను కలిసి ఈ పంట నమోదు చేయించుకుని రాయితీ పథకాలను పొందాలని అన్నారు. ఈ చక్కటి అవకాశాన్ని ప్రతి ఒక్క రైతు ఉపయోగించుకోవాలన్నారు.

## మహిషాసుర మర్ధిని దేవి అలంకరణలో అమ్మవారు



**గుంతకల్లు సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**శ్రీ దసరా శరన్నవరాత్రి లో భాగంగా 9వ రోజు మంగళవారం పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఉదయం 7.30 గం?లకు ఆవాహిత దేవతా పూజ,శ్రీ చక్రార్చన ఇత్యాది పారాయణాలు 10 గం?లకు శ్రీ నవగ్రహ హెూమం,శ్రీ సుబ్రహ్మణ్య హెూమం,కార్యసిద్ధి ఆంజనేయ హెూమం మరియు శ్రీ దుర్గా దేవి హెూమము మధ్యా హ్నం 12-30 ని”లకు మహా మంగళహారతి, సాయంత్రం శ్రీ మహిషాసుర మర్ధని దేవి అలంకారంలో అమ్మవారికి దర్శనమిచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు భాగంగా సాయంత్రం 6:30నీ” నుండి 8 గం” వరకు శ్రీ నృసింహ అవతార్ ఆవిర్భావ ము సాయంత్రం 7గం?లకు దుర్గాష్టమి సందర్భంగా మహిషాసుర వధ దుష్టుడైన మహిషాసురుడి ప్రతిమను గుడి చుట్టూ ప్రదక్షిణం చేసి దుష్ట సంహారానికి సంకేతంగా మహిషాసురుడి శిరచ్చదం చేయు కార్యక్రమం జరిగింది. రాత్రి 8:15 నిమిషాలకు మహా మంగళహారతి తీర్థ ప్రసాదం భక్తులకు అందజేశారు.

## డిజిటల్ రెడ్ బుక్ విడుదల,

**( సమీర్ కుమార్ రెడ్డి )**



**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 30** వెల్దుర్తి వైసీపీ కార్యాలయంలో మంగళ వారం వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దేశాయి సమీర్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవి ఆదేశాలతో డిజిటల్ బుక్ విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ తెలుగు దేశం నాయకులు కార్యకర్తలు వైసిపి కార్యకర్తలపై దౌర్జన్యాలు చేసే వారిని డిజిటల్ రెడ్ బుక్ లో నమోదు అవుతుందని, వారి దౌర్జన్యాలు అరికట్టందుకే ఈ డిజిటల్ రెడ్ బుక్ పెట్టామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జగన్ మోహన్ రెడ్డి కృష్ణారెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం**



**జగిత్యాల :** జగిత్యాల జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటిసి , గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికల నిర్వహణకు సోమవారం రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన విషయం విధితమేనని,రెండు విడతలలో స్థానిక సంస్థలను, రెండు విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. జిల్లాలో మొదటి విడతలో 10 మండలాలు, రెండవ విడుదల 10 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగాలు ఉండేలా చూడాలని అన్నారు .ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎం.సి.సి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించాలని అన్నారు.ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘనలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణకు అవసరమైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామినేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామినేషన్ల స్క్రూటినీ , ఉపసంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియ పై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలింగ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధులపై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహన కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్ , జెడ్పీ సిఈఓ గౌతమ్ రెడ్డి, డిపిఓ మదన్ మెహన్ జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ



**పెద్దపల్లి :** జిల్లాలో ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం డిసిపి కరుణాకర్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంపిటిసి, జెడ్పిటి సి , గ్రామ పంచాయతీ సాధార ణ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని అన్నా రు. రెండు విడతలలో స్థానిక సంస్థలను, 3 విడతల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయని అన్నారు. జి ల్లాలో మొదటి విడతలో 7 మండలాలు, రెండవ విడుదల ఆరు మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికల జరుగుతాయ ని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ అదనపు భద్రత బలగలు ఉండేలా చూడాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వెంటనే ఎన్నికలు జరిగే గ్రామీ ణ ప్రాంతాలలో అమలులోకి రావడం జరుగుతుందని అన్నారు. ఎంసిసి నిబంధనల ప్రకారం తీసుకోవాల్సిన చర్యలను చేపట్టీ మండల అధికారులు రిపోర్ట్ అందించా లని అన్నారు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎంసిసి నిబంధనలకు విరుద్ధంగా అర్బన్ ప్రాంతాలలో, సోషల్ మీడియా ద్వారా ఉల్లంఘ నలు చేస్తే వారిపై ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు సిద్దం చేశామని, సిబ్బందికి ఎన్నికల విధుల నిర్వహణ పట్ల శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని, శాంతి భద్రతలు కూడా అదుపులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పో లింగ్ కేంద్రాల ను పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి ఎన్నికల నిర్వహణ కు అవసర మైన వసతులు ఉన్నాయో లేదో చెక్ చేయాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజే షన్ ద్వారా విధులు కేటాయించాలని అన్నారు. మండల కేంద్రాలలో నామి నేషన్ స్వీకరణ కోసం అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. నామి నేషన్ల స్క్రూటినీ, ఉప సంహరణ, గుర్తుల కేటాయింపు ప్రక్రియపై సిబ్బందికి శిక్షణ అందించాలని అన్నారు. పోలిం గ్ రోజు పాటించాల్సిన నిబంధనల, విధుల పై అధికారులకు ముందుగానే సమగ్ర అవగాహ న కలిగి ఉండాలని అన్నారు. పోటీలో ఉండే అభ్యర్థులు ఫైనల్ అయిన తర్వాత బ్యాలెట్ పేపర్ల ముద్రణ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాల ని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాహనాల ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అన్నారు. డి స్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేసేందుకు ఒక నోడల్ అధికారి నియమించాలని అన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా రి -పోల్ జరగకుండా పటిష్ట ఏర్పాట్లు ఉండాలని అన్నారు. ×డిసిపి కరుణాకర్ మాట్లాడుతూ, స్ట్రాంగ్ రూమ్, నామినేషన్ సెంటర్, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మేర పట్టిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అక్టోబర్ 9 నోటిఫికేషన్ విడుదల చేసిన దగ్గర నుంచి ఎస్.ఎఫ్.టి పని చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. గోదావరిఖని లోని ప్రభుత్వ డిగ్రీ ఎ పీజి కళాశాల, మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్ర శాంతంగా ఎన్నికల నిర్వహ ణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం రవాణా చేస్తే తనిఖీలు చేపట్టే ఫ్రీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ శాఖ అధికారులతో సమయంతో ఎన్నికల జరిగింది అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏసీపీలు రమేష్, కృష్ణ రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , జెడ్పీ సిఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య జిల్లా నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధురవనం దోపిడీ



**నల్గొండ :** అది కొండమల్లేపల్లిలోని మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ గ్రామం. పైగా హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవే. ఇంకేముందీ పచ్చని భూముల్ని వెంచర్లుగా మార్చేసి.. రంగురంగుల బ్రోచర్లతో కస్టమర్లను బురిడీ కొట్టించి.. ఆఫర్ల పేరుతో ప్లాట్లను అంటగడుతున్నారు. కొండమల్లేపల్లి మండల కేంద్రానికి కూతవేటు దూరంలో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ భారీ ఫామ్ లాండ్ దందాకు తేరలేపింది.మధురవనం పేరుతో ఏకంగా 243 ఫామ్ ల్యాండ్ ప్లాట్లను వెంచర్‌గా చేసి విక్రయాలను మొదలుపెట్టింది. అయితే సదరు వెంచర్ ఏర్పాటుకు కనీస అనుమతులు లేకపోవడం గమనార్హం. అయితే ఈ ఫామ్ ల్యాండ్ అక్రమ దందాకు రెవెన్యూ యంత్రాంగం వంతపాడుతుండడం కొసమెరుపు. వ్యవసాయ భూమిని గుంటల్లో రిజిస్ట్రేషన్ చేసేందుకు కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయం వేదిక అయ్యింది. ఇంత జరుగుతున్నా.. జిల్లా రెవెన్యూ యంత్రాంగం మొద్దు నిద్రను వీడడం లేదు.కొండమల్లేపల్లి మండలంలోని కోల్‌ముంతల్‌పహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 89, 90,92, 93ల్లో విజన్ ఇన్‌ఫ్రా డవలపర్స్ ఆధ్వర్యంలో మధురవనం పేరు ఫ్యామ్ ల్యాండ్ వెంచర్ ఏర్పాటయ్యింది. ఈ వెంచర్‌లో ఒక గుంట దగ్గరి నుంచి మొదలు పెడితే.. ఐదారు గుంటల వరకు గుట్టుచప్పుడు కాకుండా రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. నిజానికి డీటీసీపీ, రేరా వంటి అనుమతులేవి లేకుండానే ఫామ్ ల్యాండ్ ప్లాట్ల విక్రయాలు జోరందుకున్నాయి.అయితే సదరు వెంచర్ యాజమాన్యం ఇందులో కొత్త తరహా దందాకు తేరలేపింది. రిజిస్ట్రేషన్లు గుంటల్లో చేస్తున్నప్పటికీ.. అమ్మకాలు మాత్రం గజాల లెక్కన డబ్బులు దండుకుంటుండడం గమనార్హం. అయితే ప్రతి ఆదివారం స్పెషల్ ఆఫర్ పేరుతో కస్టమర్లను వెంచర్ వద్దకు తీసుకొచ్చి నాన్‌వెజ్ భోజనం.. రంగురంగుల బ్రోచర్లతో బురిడీ కొట్టించి ప్లాట్లను అంటగట్టేస్తున్నారు.పైగా హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవే కావడంతో హైదరాబాద్ మహానగరంతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లా కేంద్రాల నుంచి సైతం కస్టమర్లను కార్లలో తరలించి ప్లాట్లు కొనుగోలు చేసేలా మాయమాటలు చెబుతుండడం కొసమెరుపు.హైదరాబాద్- నాగార్జునసాగర్ హైవేదే భవిష్యత్ అంతా.. ఫ్యూచర్‌లో ఇక్కడ సైతం ఫార్మా సిటీ, ఫ్యూచర్ సిటీ వంటివి రాబోతున్నాయి. హైదరాబాద్ చుట్టూ పక్కలా భూమి అయిపోయింది. ఇక మిగిలింది ఈ హైవేకే. పైగా నాగార్జునసాగర్ ప్రాజెక్టును హైదరాబాద్ మహానగరం భవిష్యత్‌లో పర్యాటకంగా కలిసిపోయే పరిస్థితి వస్తుందంటూ కస్టమర్లను గాలిలోనే మేడలు కట్టేలా చేస్తున్నారు.వాస్తవానికి సగటు సామాన్యుడు భవిష్యత్ అవసరాల కోసం.. పిల్లల ఫ్యూచర్ కోసం మాత్రమే ప్లాట్లను కొనుగోలు చేస్తుంటారు. ఆ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని కస్టమర్లు ప్లాట్లు బుక్ చేసే వరకు వదలడం లేదు.ఈ దందాలో ఏజెంట్లు, దళారులకు భారీగా కమిషన్లు ఇస్తుండడంతో ప్రైవేటు ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగులు సైతం ఇదే పనిచేస్తూ తోటి ఉద్యోగులు, బంధువులు, స్నేహితులకు అక్రమ ప్లాట్లను అంటగడుతున్నారు. తీరా ఆ ఫాట్లలో ఇల్లు కట్టుకోవాలంటే.. మస్తు తిప్పలు పడాల్సి వస్తుంది. దీంతో అప్పుడు లబోదిబోమనడం కస్టమర్ల వంతుగా మారింది. ఈ దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ యంత్రాంగం చేష్టలూడిగి చూస్తోంది.

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం




**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పొందూరు మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పురోహితులు కూనపులి విశ్వనాథ శర్మ అమ్మవారికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేశారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## టిప్పర్ ఢీ కొనడంతో యువకుడు మృతి



**జి సిగడాం ,ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం ఆబోతుల పేట వద్ద దారుణం చోటుచేసుకుంది. టిప్పర్ ఢీ కొనడం తో ఓ యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు . దీంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే పొందూరు మండలం కృష్ణాపురం కు చెందిన కెల్ల వెంకటేష్ (17),ఇల్లయ్య గారి పేట గ్రామానికి చెందిన కొంచాడ యశ్వంత్ (18) ద్విచక్ర వాహనం పై పొందూరు మీదుగా ధవళ పేట వెళ్తున్నారు. అదే సమయంలో రాజాం వైపు వస్తున్న టిప్పర్ ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టింది. దీంతో యశ్వంత్ అనే యువకుడు అక్కడిక్కడికే మృతి చెందగా ,మరొక యువకుడు వెంకటేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు అప్రమత్తమై యశ్వంత్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా , మెరుగైన చికిత్స కొరకు వెంకటేష్ ను శ్రీకాకుళం రిమ్స్ కు తరలించారు. దీంతో సమాచారం తెలుసున్న జి సిగడాం పోలీసుకు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. యశ్వంత్ తండ్రి కుమార్ రాజ్ పిర్యాదు మేరకు ఎ.ఎస్. ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. ఎప్పటికప్పుడు బ్రిడ్జి సమీపంలో ప్రమాదాలు : ఈ ఘటనతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటిపపుడు అగ్రహారం సమీపంలో ఉన్న నూతన బ్రిడ్జి మలుపు వద్ద తరుచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. అధికారులు చొరవ తీసుకుని ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## దుర్గాష్టమి సందర్భంగా శ్రీ దుర్గా దేవి మాత గా భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ భువన గాయత్రి మాత



**(ప్రజాజ్యోతి న్యూస్) సెప్టెంబర్ 30** కర్నూలు జిల్లా వెల్దుర్తి శ్రీ గాయత్రీ శక్తి పీఠం లో అమ్మ వారి నవరాత్రుల సందర్భంగా తొమ్మిదవ రోజు దుర్గాష్టమి పర్వదిన సందర్భంగా శ్రీ దుర్గ దేవి అమ్మ వారి అలంకారంలో శ్రీ భువన గాయత్రీ మాత భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మ వారి కి అభిషేకం మరియు ప్రత్యేక పూజలు ,గాయత్రీ హెూమం ,శ్రీ భువన గాయత్రీ ఆలయ నిర్వాహకులు శక్తీ పీఠం పీఠాధిపతులు శ్రీ బాల కృష్ణ ఆచారి స్వామి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమంలో శ్రీ భువన గాయత్రీ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీమతి లక్ష్మి సరోజ, ఫౌండేషన్ అధ్యక్షుడు జూలకంటి రఘునాథ్ రెడ్డి,ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి హరి సింహ నాయుడు , ట్రెజర్ ఐరన్ షాప్ రాము, సభ్యులు రమణాచలం,హరినాథ్ ఆచారి జగదీష్, రామాంజనేయులు,రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత స్వయం ప్రభ,మొరుసు చంద్ర శేఖర్,క్రికెటర్ శ్రీకాంత్,వైద్యం రామనాయుడు,అంజి శెట్టి, ఈశ్వరయ్య మరియు భక్తులు పాల్గొన్నారు.

## వృద్ధ మహిళ ఇంట్లో భారీ చోరీ

**సూర్యాపేట :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కృష్ణా నగర్ కాలనీలో దారుణమైన చోరీ జరిగింది. ఓ వృద్ధ మహిళ ఇంట్లో నుంచి సుమారు 40 తులాల విలువైన బంగారు బిస్కెట్లు సహా రూ. 8 లక్షల నగదు మాయమయ్యాయి . ఒంటరిగా ఉన్న మహిళను లక్ష్యంగా చేసుకుని ఈ చోరీ జరగడం స్థానికంగా కలకలం రేపింది . కుటుంబ సభ్యులు ఈ చోరీ వెనుక ఇంటిలో వృద్ధురాలి దగ్గర కేర్ టేకర్గా పనిచేస్తున్న మహిళపైనే తీవ్ర అనుమానం వ్యక్తం చేస్తున్నారు . గత మూడు నెలలుగా వృద్ధురాలి వద్ద కేర్ టేకర్గా పనిచేస్తున్న కరీమా బేగం అనే మహిళపైనే ప్రధానంగా అనుమానాలు ఉన్నా యని ఫిర్యాదు చేయడంతో సమాచారం అందుకున్న సూర్యాపేట పట్టణ పోలీసులు వెంటనే రంగంలోకి దిగారు . అనుమానితురాలైన కరీమా బేగంను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు . ఈ భారీ చోరీకి సంబంధించి క్లూస్ టీమ్ మరియు డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ఇంట్లోనూ, పరిసర ప్రాంతాల్లోనూ ఆధారాలు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు .

## స్థానిక ఎన్నికల కోడ్ నియమావళి పాటించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల :** అన్ని రాజకీయ వర్గాల ప్రతినిధులు ఎన్నికల నియమావాళి తూ.చ తప్పకుండ పాటించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ సూచించారు.మంగళవారం కలెక్టరేట్ లో రాజకీయ పార్టీ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో స్థానిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సోమవారం నుండి ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున రాజకీయ పార్టీలకు సంబంధించిన గోడ వ్రాతలు, గోడ పత్రికలు, ఫ్లెక్సీ బ్యానర్లు తొలగించవలసిందిగా ఆయా పార్టీల ప్రతినిధులను కోరారు.ఎన్నికలు జరుగు ప్రాంతాల్లో అనుమతులు లేని సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలకు లోబడి అనుమతులు తీసుకొని సమావేశాలు, గోడ వ్రాతలు, గోడ పత్రికలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా కోరారు.అదేవిధంగా రాజకీయ నేతల విగ్రహాలకు ముసుగులు వేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏదైన సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ నెంబర్:9666234383 సంప్రదించాలని కోరారు..ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్, జడ్పీ సీఈఓ గౌతంరెడ్డి, డిపిఓ మదన్మోహన్, సంబంధిత అధికారులు, పలు రాజకీయ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్షానికి బలైన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు

**స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్**

**బాదితుడు నరసింహ కుటుంబానికి కు రూ.5 లక్షల ఆర్దిక సహాయం**

**హైదరాబాద్ :** అధికారుల నిర్లక్షానికి అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ సభ్యుడు నరసింహ బలైనపోయారు.దీనిని అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. స్పందించిన అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ బాదితుడు నరసింహ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్దిక సహాయం అందించి బాసటగా నిలిచారు.తెలంగాణ అవుట్‌డోర్ మీడియా ఓనర్స్ అసోసియేషన్ కు చెందిన నరసింహ (37 ) ఇటీవల ప్రభుత్వ నిర్ణయాల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయారు. మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ యొక్క కమీషనర్ మరియు డైరెక్టర్(అఆఓం)సర్కులర్ వలన (ప్రస్తుతం ఉన్న హోర్డింగ్స్ పై టాక్సులు తీసుకోకపోవడం) . ఈ కారణం తో మా సభ్యుడి

# బిజినెస్

## కొత్త గరిష్టాలకు చేరిన బంగారం, వెండి ధరలు



దేశంలో బంగారం, వెండి ధరలు కొత్త రికార్డు గరిష్ఠాలకు చేరుకున్నాయి. సోమవారం దేశ రాజధానిలో వెండి ధరలు ఏకంగా రూ.7,000 పెరిగి కిలోకు రూ.1.50 లక్షలకు చేరుకోగా, బంగారం కూడా రూ.1,19,500కు చేరుకుని కొత్త గరిష్ట స్థాయికి చేరుకుందని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది.వెండి ధరలు వరుసగా నాలుగో సెషన్‌లోనూ పెరిగాయి. హైదరాబాద్ మార్కెట్లో కిలో వెండి రూ. 1.60 లక్షల(అన్ని పన్నులు కలిపి)కు చేరుకుంది. 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పసిడి రూ. 920 పెరిగి 10 గ్రాములకు రూ.1,19,964 (అన్ని పన్నులతో సహా)గా ఉంది. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం పది గ్రాములు రూ. 850 పెరిగి రూ. 1,07,831(అన్ని పన్నులతో సహా)కి చేరింది. గ్లోబల్ మార్కెట్లలోనూ ఇదే పరిస్థితి ఉంది. బంగారం, వెండి రెండూ భారీగా పెరుగుతున్నాయి. స్పాట్ గోల్డ్ దాదాపు 2 శాతం పెరిగి ఔన్సు 3,824.61 డాలర్లకు ఆల్‌టైమ్ గరిష్ఠానికి చేరింది. వెండి ఔన్సు 2 శాతం కంటే ఎక్కువగా పెరిగి 47.18 డాలర్లకు చేరుకుంది. ప్రధానంగా అమెరికా డాలర్ బలహీనపడటం, అమెరికా ఫెడ్ రేట్ల కోత అంచనాలు, భౌగోళిక రాజకీయ, ఆర్థిక అనిశ్చితి, వెండికి పారిశ్రామికంగా అధిక డిమాండ్ ఏర్పడటం, వెండి సరఫరా తగ్గడం, సెంట్రల్ బ్యాంకుల కొనుగోళ్లు, రూపాయి విలువ బలహీనపడటం వంటి అంశాలు వెండి, బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి.

## పోషకాహారం కోసం జొమాటో సరికొత్త ఫీచర్




ప్రముఖ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో సోమవారం కొత్త ఫీచర్‌ను ప్రారంభించింది. కస్టమర్లు ఆర్డర్ చేసే సమయంలో పోషకాలతో ఉన్న ఆహారం ఎంచుకునేందుకు వీలుగా 'హెల్తీమోడ్' అనే ఫీచర్‌ను తీసుకొచ్చింది.ఈ ఫీచర్ ద్వారా కస్టమర్లు ఆర్డర్ చేసే ఫుడ్‌లోని పోషక విలువలకు సంబంధించిన రేటింగ్ తెలుసుకునే అవకాశం ఉంటుంది. వంటకాలకు ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు, ఫైబర్, సూక్ష్మపోషకాల ఆధారంగా లో నుంచి సూపర్ వరకు ఆరోగ్యకరమైన స్కోరు ఉంటుంది. జొమాటో యాప్ ప్రకారం, ప్రోటీన్ సాంద్రత, పదార్థాల నాణ్యత, వంట పద్ధతి, కార్బోహైడ్రేట్ నాణ్యత, ఇతర అంశాల ఆధారంగా స్కోరు ఉంటుంది. జొమాటో పేరెంట్ ఎటర్నల్ సీఈఓ దీపిందర్ గోయల్ దీని గురించి మాట్లాడుతూ.. కస్టమర్లు ఫుడ్ ఆర్డర్ చేసుకునే ప్రక్రియను మరింత సులభతరం చేశాం. కానీ ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం అందించేందుకు ఇప్పటిదాకా సరైన అవకాశం లేదు. ఈ లోటును భర్తీ చేయాలనే ఉద్దేశంతోనే హెల్తీమోడ్ ఫీచర్ ప్రారంభించాం. దీని ద్వారా ఆహార పదార్థాలకు స్కోర్ ఉంటుంది. ప్రస్తుతం ఈ సదుపాయం గురుగ్రామ్‌లో మాత్రమే ఉంది. భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఇతర నగరాల్లోనూ అందుబాటులోకి తీసుకొస్తామని వివరించారు.

# భారత జీడీపీ అంచనాను 6.7 శాతానికి పెంచిన ఈవై



ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి భారత జాతీయోత్పత్తి(జీడీపీ) అంచనాలను పెంచుతున్నట్టు ప్రముఖ ప్రొఫెషనల్ సర్వీసెస్ సంస్థ ఈవై తాజా నివేదికలో తెలిపింది. 'ఎకానమీ వాచ్ ' నివేదిక ప్రకారం, జూన్ త్రైమాసికంలో వృద్ధి మెరుగ్గా ఉండటం, వస్తు, సేవల పన్ను(జీఎస్టీ) సంస్కరణల నేపథ్యంలో గతంలో అంచనా వేసిన 6.5 శాతం నుంచి దేశ జీడీపీ 6.7 శాతం పెరుగుతుందని భావిస్తున్నట్టు వెల్లడిం చింది. తొలి త్రైమాసికంలో వాస్తవ జీడీపీ వృద్ధి 7.8 శాతమని ప్రభుత్వం ప్రకటించడం, జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలో డిమాండ్ పుంజుకుందని, ముఖ్యంగా దేశ ఎగుమతులను ప్రభావితం చేసే గ్లోబల్ సవాళ్లను ఈ పరిణామాలు పరిమితం చేశాయని నివేదిక అభిప్రాయపడింది. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకుంటే దేశ జీడీపీ 2025-26లో 6.7 శాతం వృద్ధి ఉంటుందని ఆశిస్తున్నట్టు నివేదిక పేర్కొంది. కొనసాగుతున్న అమెరికా టారిఫ్ సంబంధిత అనిశ్చితులు, సరఫరా అంతరాయం వల్ల భారత్‌కు ప్రపంచంలోని మిగిలిన ప్రాంతాలతో వాణిజ్య అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా యూఎస్, చైనాతో ఉన్న అంతర్జాతీయ వాణిజ్యం విధానాలను పునఃపరిశీలించడానికి వీలును కల్పిస్తాయి. ఎగుమతుల విషయంలో భారత్ అమెరికాపై, కొంతవరకు చైనాపై ఆధారపడి ఉంది. బ్రిక్స్ దేశాలలో మరిన్ని అవకాశాలను అన్వేషిస్తూ, అమెరికా, చైనా రెండింటిపై ఆధారపడటాన్ని తగ్గించడం ద్వారా భారత్ తన ఎగుమతులను, దిగుమతి వనరులను ఇతర మార్కెట్లకు మళ్లించాల్సిన సమయం వచ్చిందని ఈవై ఇండియా ప్రధాన సలహాదారు డీకే శ్రీవాస్తవ అన్నారు.

# ప్రపంచ అత్యంత విలువైన కార్ల కంపెనీల టాప్-10 జాబితాలో మారుతీ సుజుకి




దేశీయ ప్యాసింజర్ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకి అరుదైన ఘనతను సాధించింది. ప్రపంచంలోనే అత్యంత విలువైన టాప్-10 వాహన తయారీ కంపెనీల జాబితాలో చోటు దక్కించుకుంది.. దాదాపు 57.6 మిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ. 511 కోట్ల) మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో జాబితాలో ఎనిమిదవ స్థానాన్ని సొంతం చేసుకుంది. ఇది వోక్స్‌వ్యాగన్, ఫోర్డ్, జనరల్ మోటార్స్ లాంటి ఆటోమేకర్లను అధిగమించి. మారుతీ సుజుకి కంపెనీ మార్కెట్ విలువ పెరిగేందుకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, ప్రధానంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సంస్కరణల చర్యలు ఇందుకు దోహదపడ్డాయి. దేశీయ వాహన మార్కెట్లో మారుతీ సుజుకి బడ్జెట్ ధరల కార్లతో ఎక్కువమందిని ఆకర్షిస్తోంది. తాజా జీఎస్టీ సంస్కరణలతో తక్కువ ఇంజిన్ సామర్థ్యం ఉన్న కార్లపై జీఎస్టీ సుమారు 10 శాతం తగ్గడంతో కంపెనీకి చెందిన ఆల్టో, ఎస్-ప్రెస్సో, వ్యాగన్‌ఆర్ వంటి కార్లు మరింత సరసమైన ధరకు చేరాయి. దీంతో ఎక్కువమంది వినియోగదారులు మారుతీ సుజుకి కార్లు కొనేందుకు భారీగా బుకింగ్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే కంపెనీ మార్కెట్ విలువ గణనీయంగా పెరిగింది. ప్రపంచ ఆటోమేకర్స్ ర్యాంకుల్లో అమెరికాకు చెందిన టెస్లా 1.4 ట్రిలియన్ డాలర్లతో అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో టయోటా (314 బిలియన్ డాలర్లు), మూడవ స్థానంలో బీవైడీ (134.06 బిలియన్ డాలర్లు), నాలుగవ స్థానంలో ఫెరారీ (92.7 బిలియన్ డాలర్లు), ఐదవ స్థానంలో బీఎండబ్ల్యూ (61.3 బిలియన్ డాలర్లు), ఆరవ స్థానంలో మెర్సిడెస్ బెంజ్(59.8 బిలియన్ డాలర్లు) ఉన్నాయి. ఏడో స్థానంలో హోండా(59 బిలియన్ డాలర్లు), ఎనిమిదవ స్థానంలో మారుతీ సుజుకి(57.6 బిలియన్ డాలర్లు), తొమ్మి దవ స్థానంలో జనరల్ మోటార్స్(57.1 బిలియన్ డాలర్లు), ఫోక్స్‌వ్యాగన్(55.7 బిలియన్ డాలర్లు)తో పదో స్థానంలో ఉంది.

# శ్రీలంకతో తొలి మ్యాచ్.. భారత తుది జట్టు ఇదే!

మహిళల టీ20 ప్రపంచకప్-2025కు తెరలేచింది. తొలి మ్యాచ్‌లో గౌహతి వేదికగా భారత్-శ్రీలంక జట్లు తలపడతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన శ్రీలంక కెప్టెన్ చామరి అథపట్టు తొలుత హర్మన్ సేనను బ్యాటింగ్‌కు ఆహ్వానించింది. తొలి పోరుకు భారత స్టార్ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ దూరమైంది. 29 ఏళ్ల రేణుకా ఫిట్‌నెస్ సమస్యలతో సతమతమవుతున్నట్లు తెలుస్తోంది. కానీ టాస్ సందర్భంగా కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఆటగాళ్లంతా ఫిట్‌గా ఉన్నారని, కాంబినేషన్ పరంగా తుది జట్టును ఎంపిక చేశామని పేర్కొనడం గమనార్హం. అయితే కాలిమడమ గాయం నుంచి కోలుకున్న రేణుకా ఇటీవలే ఆస్ట్రేలియా సిరీస్‌తో తిరిగి కమ్‌బ్యాక్ ఇచ్చింది. ఆ సిరీస్‌లో మొత్తం మ్యాచ్‌లు ఆడిన రేణుకా.. ఈ మెగా టోర్నీకి ముందు వార్మప్ మ్యాచ్‌లలో కూడా భాగమైంది. అయితే తొలి పోరుకు



దూరమైనప్పటికి తదుపరి మ్యాచ్‌లలో రేణుకా ఆడే అవకాశముంది. మరోవైపు ప్లేయింగ్ ఎలెవన్‌లో తెలుగు అమ్మాయి శ్రీ చరణికి చోటు దక్కింది. కడపకు చెందిన చరణి ఇటీవల కాలంలో అద్భుతమైన ప్రదర్శన కనబరుస్తోంది. ఈ క్రమంలోనే వరల్డ్‌కప్ జట్టులో ఈ యువ ఆఫ్ స్పిన్నర్ భాగమైంది. కాగా ఈ మ్యాచ్‌లో భారత్ కేవలం ఇద్దరు ఫాస్ట్ బౌలర్లతో మాత్రమే బరిలోకి దిగింది. అమన్ జ్యోత్ కౌర్, క్రాంతి గౌడ్ పేస్ బౌలర్లగా ఉన్నారు. మొత్తం ముగ్గురు స్పిన్నర్లు ఉన్నారు. శ్రీలంక మహిళల ప్లేయింగ్ చమరి అతపత్తు(కెప్టెన్), హాసిని పెరీరా, హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, కవిషా దిల్హరి, నీలాక్షి డి సిల్వా, అనుష్క సంజీవని(వికెట్ కీపర్), అచ్చిని కులసూర్య, సుగండిక కుమారి, ఉదేశిక ప్రబోధని, ఇనోకా రనవీర

భారత మహిళల తుది జట్టు : ప్రతీకా రావల్, స్మృతి మంధాన, హర్లీన్ డియోల్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్(వికెట్ కీపర్), దీప్తి శర్మ, అమంజోత్ కౌర్, స్నేహ రాణా, క్రాంతి గౌడ్, శ్రీ చరణి

## ప్రపంచ ఛాంపియన్లతో పోటీకి జట్టును ప్రకటించిన పాకిస్తాన్




అక్టోబర్ 12 నుంచి ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ సౌతాఫ్రికాతో జరుగబోయే రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం 18 మంది సభ్యుల పాకిస్తాన్ జట్టును ఇవాళ (సెప్టెంబర్ 30) ప్రకటించారు. కెప్టెన్‌గా షాన్ మసూద్ కొనసాగనుండగా.. ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు (ఆసిఫ్ అఫ్రిది (ఎడమ చేతి ఆర్థోడాక్స్ స్పిన్నర్), ఫైసల్ అక్రమ్ (ఎడమచేతి చైనామాన్ బౌలర్), రోహైల్ నజీర్ (వికెట్ కీపర్-బ్యాటర్)) జట్టులో చోటు దక్కించుకున్నారు. చెత్త రికార్డు (12 మ్యాచ్‌ల్లో కేవలం 3 విజయాలు) ఉన్నప్పటికీ.. షాన్ మసూద్‌ను కెప్టెన్‌గా కొనసాగించడం విశేషం. మసూద్‌తో పాటు అబ్దుల్లా షఫీక్, ఇమామ్ ఉల్ హక్ బ్యాటింగ్ ఆర్డర్‌లో టాప్-3లో ఉండగా... బాబర్ ఆజమ్, మొహమ్మద్ రిజ్వాన్, కమ్రాన్ గులామ్, టీ20 జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా, సాద్ షకీల్, రోహైల్ నజీర్ మిడిలార్డర్‌లో చోటు దక్కించుకున్నారు. బౌలింగ్ విషయానికొస్తే.. పాక్ సెలెక్టర్లు ఈ సిరీస్ కోసం ఏకంగా ఐదుగురు స్పిన్నర్లను (నౌమన్ అలీ, సాజిద్ ఖాన్, అబ్రార్ అహ్మద్, ఆసిఫ్ అఫ్రిది, ఫైసల్ అక్రమ్) ఎంపిక చేశారు. పేస్ బౌలింగ్ విభాగానికి షాహీన్ అఫ్రిది నాయకత్వం వహిస్తుండగా.. ఆమిర్ జమాల్, హసల్ అలీ, ఖుర్రమ్ షెహజాద్ ఇతర సభ్యులుగా ఉన్నారు. 2025-27 వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌ను సౌతాఫ్రికా ఈ సిరీస్‌తోనే ప్రారంభించనుంది. ఈ డబ్ల్యూటీసీ సైకిల్‌లో పాక్‌కు కూడా ఇదే తొలి పరీక్ష. ఈ సిరీస్ కోసం సౌతాఫ్రికా జట్టు పాకిస్తాన్‌లో పర్యటించనుంది. తొలి టెస్ట్ అక్టోబర్ 12 నుంచి లాహోర్‌లో.. రెండో టెస్ట్ అక్టోబర్ 20 నుంచి రావల్పిండిలో ప్రారంభమవుతాయి. గత డబ్ల్యూటీసీలో పాకిస్తాన్ 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగే విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో చిట్టచివరి స్థానంలో నిలిచింది. పాక్ పర్యటనలో సౌతాఫ్రికా టెస్ట్ సిరీస్ తర్వాత మూడు మ్యాచ్‌ల టీ20, వన్డే సిరీస్‌లు కూడా ఆడనుంది. పరిమిత ఓవర్ల సిరీస్‌ల కోసం సౌతాఫ్రికా జట్లను ఇదివరకే ప్రకటించగా.. పాక్ జట్లకు ప్రకటించాల్సి ఉంది.


**సౌతాఫ్రికాతో టెస్ట్ సిరీస్ కోసం పాకిస్తాన్ జట్టు:**
షాన్ మసూద్ (కెప్టెన్), ఆమిర్ జమాల్, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, ఆసిఫ్ ఆఫ్రిది, బాబర్ ఆజమ్, ఫైసల్ అక్రమ్, హసన్ అలీ, ఇమామ్-ఉల్-హక్, కమ్రాన్ గులాం, ఖుర్రం షెహజాద్, మహ్మద్ రిజ్వాన్ (%ఙ౧%), నౌమాన్ అలీ, రోహైల్ నజీర్ (%ఙ౧%), సాజిద్ ఖాన్, సల్మాన్ అలీ అఘా, సౌద్ షకీల్, షాహీన్ షా ఆఫ్రిది

# స్పోర్ట్స్

## పాకిస్తాన్ క్రికెటర్లకు షాక్ ఇచ్చిన పీసీబీ




ఆసియా కప్ ఫైనల్‌లో భారత్ చేతిలో ఓటమి తర్వాత పాకిస్తాన్ ఆటగాళ్లకు పీసీబీ షాక్ ఇచ్చింది. ఆటగాళ్లకు ఇచ్చిన నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లను సస్పెండ్ చేసింది. దాంతో జాతీయ ఆటగాళ్లు ఇకపై ఏ విదేశీ టీ20 లీగ్, ఫ్రాంచైజీ తరఫున ఆడేందుకు అనుమతి ఉండదు. పీసీబీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సయ్యద్ సమీర్ అహ్మద్ ఆటగాళ్లు విదేశీ లీగ్‌లకు బదులుగా దేశీయ క్రికెట్, అంతర్జాతీయ మ్యాచ్‌లపై దృష్టి పెట్టాలని సూచించారు. పీసీబీ నిర్ణయంతో పాకిస్తాన్ అగ్రశ్రేణి క్రికెటర్లను ప్రభావితం చేస్తుంది. ఈ సంవత్సరం ఆస్ట్రేలియా బిగ్ బాష్ లీగ్‌లో బాబర్ ఆజం, షాహీన్ షా అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, ఫహీమ్ అష్రఫ్, షాదాబ్ ఖాన్ పాల్గొనాల్సి ఉంది. హరిస్ రౌఫ్‌తో పాటు ఇతర ఆటగాళ్లు ఐఎల్ టీ20 లీగ్‌లో పాల్గొనాల్సి ఉంది. అయితే, ఎన్‌వోసీలను సస్పెన్షన్‌కు కారణాలను పీబీసీ వెల్లడించలేదని.. ఆసియా కప్‌లో జట్టు పేలవ ప్రదర్శనతో బోర్డు తక్షణ ప్రతిచర్యలు తీసుకున్నట్లుగా క్రికెట్ వర్గాలు భావిస్తున్నాయి. పాక్ మీడియా సైతం ఇదే విషయాన్ని వెల్లడించింది. పాకిస్తాన్-భారత్ మధ్య జరిగిన ఆసియా కప్‌లో ఫైనల్‌లో భారత్ విజయం సాధించింది. మరో రెండు బంతులు ఉండగానే టీమిండియా లక్ష్యాన్ని ఛేదించి.. ఐదు వికెట్ల తేడాతో పాక్‌ను ఓడించింది. కుల్దీప్ యాదవ్ పాక్ బ్యాటింగ్‌ను కుప్పకూల్చగా.. తిలక్ వర్మ (69నాటౌట్), శివమ్ దూబే (33) భారత్‌ను విజయం వైపు నడిపించారు. భారత్ వరుసగా రెండోసారి ఆసియా కప్‌ను నెగ్గింది. యూఏఈ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత్ వరుసగా మూడుసార్లు పాకిస్తాన్‌ను ఓడించింది. ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా, ఫహీమ్ అష్రఫ్, హసన్ అలీతో సహా మితగా ఆటగాళ్లు లాహోర్‌కు చేరారు. ఆసియా కప్‌లో ఓటమి తర్వాత పీసీబీ అధికారులు కఠిన చర్యలకు ఉపక్రమించారు. పీసీబీ నిర్ణయం డొమెస్టిక్ క్రికెట్, జాతీయ జట్టుకు ప్రాధాన్యతలో మార్పులను సూచిస్తుందని క్రికెట్ నిపుణులు పేర్కొంటున్నారు. పాకిస్తాన్‌లో ఫ్రాంచైజీ క్రికెట్ ఆటగాళ్లకు ఒక ప్రధాన అవకాశం. అయితే, ఆశ్చర్యకరంగా భారత్‌తో ఓటమి తర్వాత ప్రతిసారీ ఇలాంటి వార్తలు వెలుగులోకి రావడం ఆశ్చర్యకరంగా ఉన్నది. అయినప్పటికీ పాకిస్తాన్ క్రికెట్ మౌలిక సదుపాయాల్లో ఎలాంటి మెరుగు కనిపించడం లేదని క్రికెట్ విశ్లేషకులు పేర్కొంటున్నారు. జట్టు పరిస్థితి దిగజారుతూనే ఉందని.. పలుసార్లు పీసీబీ చైర్మన్.. కొన్నిసార్లు కెప్టెన్, మరికొన్ని సార్లు కోచ్‌లను భర్తీ చేస్తారని.. ఆటగాళ్లపై విశ్వాసం చూపించడానికి బదులుగా వేటు వేస్తారంటూ విమర్శలు వస్తున్నాయి. అయితే, ఎన్‌వోసీలను రద్దు చేసిన నేపథ్యంలో ఆటగాళ్లు తిరుగుబాటు చేస్తారా? లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఇంతకు ముందు సైతం ఇలాంటి పరిస్థితే ఎదురైంది. పాకిస్తాన్ ఆటగాళ్లు తిరుగుబాటు చేయడంతో పీసీబీ దిగివచ్చింది. సస్పెన్షన్ ముఖ్యంగా పరిమిత అవకాశాలున్న తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లాలని చూస్తున్న యువ, ప్రతిభావంతులైన ఆటగాళ్లను ప్రభావితం చేస్తుందని పేర్కొంటున్నారు.




## ప్రశాంత్ వర్మ సినిమా.. శుక్రాచార్యుడిగా ప్రముఖ నటుడు

'హనుమాన్' సినిమా తర్వాత దర్శకుడు ప్రశాంత్ వర్మ 'జై హనుమాన్'తో బిజీగా ఉన్నారు. అయితే, ఇదే చిత్రంతో పాటు ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ లో అధీర, మహాకాళి మూవీస్ కూడా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా మహాకాళి చిత్రం నుంచి ఒక అప్‌డేట్ ఇచ్చారు. శుక్రాచార్యుడిగా అక్షయ్ ఖన్న నటించనున్నట్లు అధికారికంగా ప్రకటిస్తూ ఒక పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా మహాకాళి సినిమాని చాలారోజుల క్రితమే ప్రకటించారు. ఈ ప్రాజెక్ట్‌కు ప్రశాంత్ వర్మ స్టోరీ మాత్రమే అందిస్తున్నారు. దర్శకురాలు పూజ కొల్లూరు తెరకెక్కిస్తున్నారు. అక్షయ్ ఖన్నా రీసెంట్‌గా వచ్చిన ఛావా సినిమాలో ఔరంగజేబు పాత్రలో మెప్పించిన విషయం తెలిసిందే. ఇండియాలోనే తొలి లేడీ సూపర్ హీరో మూవీగా మహాకాళి రానుందని ప్రచారం జరుగుతుంది.





## కాంతార హీరోయిన్ రుక్మిణి వసంత్ అడ్వెంచరస్ సర్ఫింగ్.. ఎక్కడికెళ్లిందో మరి..!

కొన్ని రోజులుగా కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మార్మోగిపోతున్న పేరు రుక్మిణి వసంత్ దీనిక్కారణం ఈ బెంగళూరు భామ నటిస్తోన్న కాంతార చాప్టర్ 1. అక్టోబర్ 2న ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా కన్నడ, తెలుగుతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవలే విడుదల చేసిన కాంతార ట్రైలర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తుండగా.. ఇందులో రుక్మిణి వసంత్ కనకవతి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. కాగా ఇన్ని రోజులుగా షూటింగ్ కమిట్‌మెంట్స్, ప్రమోషన్స్‌తో బిజీబిజీగా గడిపిన రుక్మిణి వసంత్ కాంతార చాప్టర్ 1 విడుదలకు ముందు కాస్త రిలాక్సింగ్ మూడ్‌లోకి వెళ్లిపోయింది. బ్లాక్ సూట్ స్పోర్ట్స్ వేర్‌లో సముద్రతీరనా సర్ఫింగ్ చేసింది. సముద్ర అలలు సాగర తీరానికి ఉధృతంగా కొట్టుకువస్తున్నా ఏ మాత్రం భయపడకుండా స్నగ్ డైవింగ్ సూట్‌లో అడ్వెంచరస్ రైడ్ చేసి ఔరా అనిపిస్తోంది. సర్ఫ్‌బోర్డుపై ప్రొఫెషనల్ అథ్లెట్‌లా చాలా కాన్ఫిడెంట్‌గా రైడ్ చేసింది. ఫ్యామిలీతో కలిసి బీచ్ తీరాన సరదాగా షికారు చేసింది.

## 'ఆర్యన్' టీజర్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్

కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ ఏకంగా ఆరు భారీ ప్రాజెక్టులను లైన్‌లో పెట్టి ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నాడు. విభిన్న కథలు ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నాడు.విష్ణు విశాల్ నటిస్తున్న సినిమాల్లో 'ఆర్యన్' ఒకటి. ప్రవీణ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీని ఆర్యన్ రమేష్, సుభ్రా సమర్పణలో విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, వాణి భోజన్ హీరోయిన్లుగా నటిస్తుండగా.. డైరెక్టర్ సెల్వరాఘవన్ కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. యాక్షన్ చిత్రంగా తెరకెక్కుతుండగా.. 'ఆర్యన్'లో విష్ణు విశాల్ పవర్ ఫుల్ పోలీస్ అధికారిగా నటిస్తున్నాడు. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన టీజర్ సెప్టెంబర్ 30న విడుదల కాబోతున్నట్లు తెలుపుతూ చిత్రబృందం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా షేర్ చేశారు. ఇక ఇందులో విష్ణు విశాల్ గన్ పట్టుకుని కూర్చొని ఉండగా.. చుట్టూరా మాస్క్ ధరించిన కొంతమంది వ్యక్తులు ఉన్నారు. పోస్టర్‌లో.. "పర్‌ఫెక్ట్ పోలీస్ ఆఫీసర్.. ఓ హత్య కేసులోని నేరగాళ్లను పట్టుకోగలడు. రేపు ఫస్ట్ క్లూ ఇవ్వబోతున్నాం" అని రాసుకొచ్చారు. ఈ సినిమా తెలుగు, తమిళ భాషల్లో అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతుంది.






## ఆ సీన్లు కట్.. మళ్లీ ఓటీటీలోకి నయనతార వివాదాస్పద సినిమా అన్నపూరణి..!

లేడీ సూపర్ స్టార్ నయనతార టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం అన్నపూరణి నయనతార 75వ ప్రాజెక్టుగా వచ్చిన ఈ చిత్రాన్ని నీలేష్ కృష్ణ డైరెక్ట్ (డెబ్యూ) చేశాడు. సనాతన బ్రాహ్మణ అమ్మాయి అయిన అన్నపూరణి తన ఇంటి నుండి బయటకు వెళ్లి దేశంలోనే అతిపెద్ద, ఉత్తమ చెఫ్ కావాలని బలంగా కోరుకుంటుంది.

అన్నపూరణి తన కలలను సాధించడానికి ఎలా ముందుకు వస్తుందనే నేపథ్యంలో సాగే ఈ సినిమాలో కొన్ని సన్నివేశాలు హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విశ్వహిందూ పరిషత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో నెట్‌ఫ్లిక్స్ గతేడాది ఈ సినిమాను తొలగించింది. నయనతార క్షమాపణలు కూడా చెప్పింది. అయితే ఈ మూవీ మళ్లీ ఓటీటీలోకి రీఎంట్రీ ఇచ్చింది. రేపటి నుంచి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. అయితే కేవలం హిందీలో మాత్రమే అందుబాటులో ఉండనుంది.

గతంలో వివాదానికి కారణమైన సన్నివేశాలను మేకర్స్ తొలగించారు. ఈ నేపథ్యంలో మూవీ రన్‌టైం 10 నిమిషాలు తగ్గింది. అన్నపూరణి 2 గంటల 15 నిమిషాల టైంతో జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుందన్నమాట. ఈ సినిమా చుట్టూ వివాదం నెలకొని ఇప్పటికే ఏడాదిన్నర దాటింది. మరి ఇన్నాళ్లకు తిరిగి ఓటీటీలోకి వస్తున్న నయనతార సినిమాను ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది. జియో స్టూడియోస్, నాడ్ స్టూడియోస్, ట్రైడెంట్ ఆర్ట్స్ బ్యానర్లపై జతిన్ సేతి, ఆర్ రవిచంద్రన్ సంయుక్తంగా నిర్మించారు. జై, సత్యరాజ్, కేఎస్ రవికుమార్, రెడిన్ కింగ్స్లే, అచ్యుత్ కుమార్, కుమారి సచు, రేణుక, కార్తీక్ కుమార్, సురేశ్ చక్రవర్తి కీలక పాత్రల్లో నటించారు. ఎస్ థమన్ సంగీతం అందించాడు.

## 'మ్యాంగో పచ్చ' సినిమా టీజర్ అప్డేట్ ఇచ్చిన కాజల్



కన్నడ యంగ్ హీరోయిన్ కాజల్ కుందర్ వరుస అవకాశాలు అందుకుంటూ క్రేజీ బ్యూటీగా మారింది. ప్రస్తుతం ఈ అమ్మడు 'మ్యాంగో పచ్చ' సినిమాతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ మూవీతో కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ మేనల్లుడు సంచిత్ సంజీవ్ హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఇందులో మాలాశ్రీ, మయూర్ పటేల్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. వివేకా దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రాన్ని సుప్రియాన్వి పిక్చర్స్, కెఆర్‌జి స్టూడియోస్ బ్యానర్స్‌పై కార్తీక్, యోగి రాజ్, సుప్రియాన్వి నిర్మిస్తున్నారు. షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా నవంబర్ 5న విడుదల కాబోతుంది. ఈక్రమంలో.. తాజాగా, ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన కాజల్ అప్డేట్స్ రిలీజ్ చేస్తోంది. 'మ్యాంగో పచ్చ' టీజర్ సెప్టెంబర్ 12: 34గంటలకు రాబోతున్నట్లు తెలుపుతూ.. ప్రపంచంలోకి 'మ్యాంగో పచ్చ' మొదటి అడుగు పడబోతోంది. దీనిని కిచ్చా సుదీప్ లాంచ్ చేయనున్నారు అని వెల్లడించింది. దీంతో నెటిజన్లు ఫైర్ ఎమోజీలు షేర్ చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com